www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20
మంచిర్యాల
మంగళవారం 29-8-2017



ప్రభుత్వ భూములను కాపాడండి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవిందరెడ్డి, అఖిల పక్ష నాయకులు

- ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి
- తాజా భూకుంభకోణంలో ఎమ్మెల్యే పాత్రపై విచారణ జరిపించండి
- అఖిలపక్ష నేతల డిమాండ్
- కలెక్టర్‌కు వినతిపత్రం

9

మట్టికింద మహా అన్వేషణ

- శాతవాహనుల ఆనవాళ్ల కోసం సాగుతున్న తవ్వకాలు
- కర్ణమామిడిలో బయటపడుతున్న చారిత్రక అవశేషాలు
- మరిన్ని ఆధారాల సేకరణలో పురావస్తు అధికారులు
- జిల్లా చరిత్రను మలుపుతిప్పే అవకాశాలు

మట్టి కింద మహా అన్వేషణ కొనసాగుతున్నది. క్రీపూ. 220 నుంచి క్రీ.శ.210వరకు సుమారు 400 ఏళ్లు భారతదేశాన్ని పాలించిన శాతవాహనులకు ప్రస్తుత హాజీపూర్ మండలంలోని కర్ణమామిడి కీలక పరిపాలనా కేంద్రంగా ఉండేదని తెలుస్తున్నది. ఇప్పటికే గోదావరికి ఆవలి ఒడ్డున జగిత్యాల జిల్లాలోని కోటిలింగాల శాతవాహనుల తొలిరాజధాని అని తేలింది. ఈ క్రమంలో కర్ణమామిడి సమీపంలోని పాటిగడ్డలోనూ శాతవాహనుల చారిత్రక అవశేషాల కోసం పురావస్తు శాఖ తవ్వకాలు జరుపుతున్నది. ఈమేరకు పలు ఆనవాళ్లు బయటపడుతుండగా, మరిన్ని కీలక ఆధారాల కోసం తవ్వకాలు ముమ్మరంగా సాగుతున్నాయి.

మధ్య పేజీల్లో..

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

తవ్వకాలు కొనసాగుతున్న ప్రదేశం



తవ్వకాల్లో బయటపడ్డ శాతవాహనుల కాలం నాటి అవశేషాలు

నెపం భగీరథ..తాగునీటి వృథ!

- మిషన్ భగీరథ పనులతో దెబ్బతిన్న పైపులైన్
- 20 రోజులుగా నిలిచిపోయిన మంచినీటి సరఫరా
- అల్లాడుతున్న మంచిర్యాలవాసులు
- ఆందోళనబాటలో మహిళలు
- నిమ్మకునీరెత్తినట్లుగా అధికారులు

మిషన్‌భగీరథతో 24 గంటల నీటి సరఫరా సంగతేమోగానీ ప్రస్తుతం జరుగుతున్న పనుల పుణ్యమా అని జిల్లాకేంద్రంలో తీవ్ర తాగునీటి ఎద్దడి తలెత్తింది. ఎల్లంపల్లి జలాశయం నుంచి పట్టణానికి తాగునీరందించే పైపులైన్ దెబ్బతిని 20 రోజులుగా నీటి సరఫరా నిలిచి పోయినా అధికారయంత్రాంగంలో చలనం కరువైంది. నేటికీ సరఫరా పునరుద్ధరించక పోవడంతో పట్టణవాసులు బోరునీటిని తాగుతూ రోగాలపాలుకావాల్సి వస్తున్నది. ఇదేమిటని అడిగితే పాలకవర్గం సైతం 'మిషన్ భగీరథ' పనుల మీద నెపం వేస్తున్న తీరు, విమర్శలకు తావిస్తున్నది.

9

◆ మంచిర్యాల టౌన్



కలెక్టరేట్ ఎదుట ఖాళీ బిందెలతో ధర్నా చేస్తున్న మహిళలు(ఫైల్)

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థిని మృతి

- నిర్వాహకుల నిర్లక్ష్యమేనని బంధువుల ఆందోళన

3



అఖిల మృతదేహం

చెన్నూర్‌లో అర్ధరాత్రి హైడ్రామా

- పట్టణంలోని కుమ్మరికుంట శిఖం భూమిలో అక్రమంగా భవనాల నిర్మాణం
- టీఆర్ఎస్‌లో ఇరువర్గాల రంగప్రవేశం.. బాహాబాహీ

9



వివాదానికి కారణమైన నిర్మాణం

ఇంటర్వ్యూ I.N.T.E.R.V.I.E.W

ప్రమాదరహిత జిల్లానే లక్ష్యం..

- ఎన్. కిష్టయ్య, మంచిర్యాల జిల్లా రవాణా శాఖ అధికారి



మందమర్రి : కొత్తగా ఏర్పడ్డ మంచిర్యాల జిల్లాను ప్రమాదరహితంగా మార్చేందుకు కృషి చేస్తున్నామనీ, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా రవాణాశాఖ అధికారి ఎన్ కిష్టయ్య సూచించారు. వాహనదారులంతా ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలనీ, ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు.

ఆంధ్రజ్యోతి : రోడ్డు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాం. ట్రాఫిక్ నియయాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచిస్తున్నాం. రోడ్డు భద్రతా వారోత్సవాలు, ఇతరత్రా సందర్భాల్లో ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి ద్విచక్రవాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించాలని, కారులో ఉన్నవారు సీటు బెల్టు పెట్టుకోవాలనీ, ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదనీ, మితి మీరిన వేగం ప్రమాదాలకు కారణమని చెబుతున్నాం. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే ప్రమాదాలు ఎలా జరుగుతాయో ఛాయాచిత్ర ప్రదర్శన, నృత్య నాటికల ద్వారా తెలియజేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో పరిమితికి మించి ప్రయాణికులను చేరవేసే వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

అధికారి : ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఓవర్ లోడ్ వాహనదారులపై చర్యలు తీసుకుంటున్నాం. పరిమితికి మించి ప్రయాణికులను తరలించే ప్రైవేట్ వాహనాలు, ముఖ్యంగా ఆటోడ్రైవర్లకు అవాహన సదస్సులు ఏర్పాటుచేస్తున్నాం. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, ఓవర్ లోడ్ వల్ల జరిగిన ప్రమాదాలు, ప్రాణనష్టం గురించి వివరిస్తున్నాం. అప్పటికీ నిబంధనలు లెక్క చేయకుండా ఓవర్‌లోడ్‌తో వెళ్లే వాహనాల పర్మిట్ రద్దు చేయడంతోపాటు వాహనాలను సీజ్‌చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఇలాంటి వాహనాలపై ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు చేశారు ?

అధికారి : ఇప్పటివరకు జిల్లాలో 300కు పైగా ఓవర్‌లోడ్ వాహనాలపై కేసులు నమోదు చేశాం. వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పై అధికారులకు ఫిర్యాదు చేశాం. ఫిట్‌నెస్ లేని వాహనాలను నడపకుండా ముందస్తు సీజ్ చేస్తున్నాం. కేసులు నమోదవుతున్న దృష్ట్యా చాలా మంది ఓవర్‌లోడ్ లేకుండా జాగ్రత్త పడుతున్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఎన్ని వాహనాలున్నాయి?

అధికారి : జిల్లాలో దాదాపు లక్షకు పైగా ద్విచక్ర వాహనాలు, 450 బస్సులు, 500 లారీలు, 90 స్కూలు బస్సులు, పదివేల కార్లు, పదివేల దాకా ఇతర వాహనాలున్నాయి. రవాణా వాహనాలకు తప్పనిసరిగా ఏడాదికోసారి ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహిస్తాం. ఫిట్‌నెస్ పరీక్షలు చేసుకోకుండా నడిపితే సీజ్ చేస్తాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో అపరాధరుసుములు ఏ విధంగా విధిస్తున్నారు? ఇప్పటివరకు ఎంత వసూలు చేశారు?

అధికారి : జిల్లాలో నిబంధనలు పాటించని వాహనదారుల నుంచి ఈ ఏడాది ఇప్పటివరకు కోటి రూపాయలకు పైగా అపరాధ రుసుము వసూలు చేశాం. వాటిని వాహన పన్నుల పద్దు విభాగంలో రోజూ జమచేస్తుంటాం.

ఏకదంతం పాహ్మహే!

● గణపతి దీక్షకు పెరుగుతున్న ఆదరణ

● మాలధారణతో ఆధ్యాత్మిక చింతనలో యువత



ఆలయంలో గణపతి



గణపతిని దర్శించుకుంటున్న స్వాములు

నస్పూర్ : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత సాధ్యమని నమ్ముతున్న యువత దీక్షలవైపు మొగ్గుచూపుతున్నది. ఈ క్రమంలో గణపతి దీక్షకు జిల్లాలో ఆదరణ పెరుగుతున్నది. మాలధారణ చేసిన భక్తులు, ఉపవాసం, నిత్యపూజలతో ఏకదంతుడిని కొలుస్తున్నారు. రకరకాల వ్యసనాలకు వదిలించుకునేందుకు దీక్ష ఒక మార్గమనీ, నైతిక జీవితానికి కావాల్సిన మానసిక స్థైర్యం అలవడుతుందని నమ్మకంగా చెబుతున్నారు.

వినాయక నవరాత్రులను పురస్కరించుకొని జిల్లాలో పెద్దసంఖ్యలో యువకులు, గణపతి దీక్ష స్వీకరించారు. నస్పూర్ మండలం హౌజింగ్ బోర్డు కాలనీ శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో అర్ధమండల దీక్షల్లో భాగంగా పలువురు మాలధారణ చేశారు. ఈ ఆలయ పరిధిలో దశాబ్ద కాలంగా దీక్షలు కొనసాగుతుండగా, ప్రస్తుతం వివిధ పట్టణాలు, గ్రామాలకూ విస్తరించాయి. వీరంతా వచ్చే నెల 4న మాల విరమణ చేస్తారు. ఈ సందర్భంగా దీక్షా నియమాలు, దీక్ష వల్ల కలిగే ప్రయోజనాలను 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు.

దీక్షా నియమాలు.. ప్రయోజనాలు

- దీక్షలో భాగంగా ఉదయం చన్నీటి స్నానం ఆచరించాలి.
- అనంతరం సూర్యనమస్కారాలు చేయాలి. 'ఓం గణపతియే నమః' అంటూ మనస్సులో ప్రార్థించాలి.
- నేలపై మాత్రమే నిద్రించాలి.
- రోజుకు ఒక్క పూట మాత్రమే భోజనం చేయాలి.
- పాదరక్షలు లేకుండానే నడవాలి.
- కామం, క్రోదం, లోభం లాంటి అరిషడ్వర్గాలకు దూరంగా ఉండాలి.
- నిత్యం ఆధ్యాత్మిక చింతనలో గడపాలి.
- పాదరక్షలు లేకుండా నడవడం, నేలపై నిద్రించడం వల్ల రక్త ప్రసరణ సక్రమంగా జరిగి రక్తపోటు, గుండె జబ్బులు దూరమవుతాయి. శరీర రుగ్మతలు మాయమవుతాయి. రోజుకు ఒకే పూట భుజించడం వల్ల జీర్ణకోశ సమస్యలు కనుమరుగై, జీర్ణవ్యవస్థ అదుపులోకి వస్తుంది. ఉత్సాహం, ఉల్లాసం వెల్లివిరుస్తుంది. నిత్యం దైవ చింతనలో గడపడం వల్ల మనిషిలో ఉండే అహంకారం, ఇతర దుర్వ్యసనాలు దూరమవుతాయి. చన్నీటి స్నానం, సూర్యనమస్కారాల వల్ల యోగా చేసిన ఫలితం దక్కుతుంది.

కోర్కెలు నశిస్తాయి

- గంగారపు వంశీ కృష్ణ శర్మ, గురుస్వామి



గణపతి దీక్ష వల్ల కోర్కెలు నశిస్తాయి. ఆధ్యాత్మిక చింతనలో గడపడం, చన్నీటి స్నానాలు చేయడం, చెప్పులు లేకుండా నడవడం, ఒకపూట భోజనం వల్ల శరీరం అదుపులోకి వస్తుంది. దురలవాట్లు దూరమవుతాయి.

ఆధ్యాత్మిక చింతన..

- భాస్కర్, దీక్షాపరుడు



దీక్షల వల్ల ఆధ్యాత్మిక చింతన అలవడుతుంది. దురల వాట్లు దూరమవుతాయి. నియమనిష్ఠలవల్ల దైవాను గ్రహం లభిస్తుంది. అనుకున్న కార్యాలు నెరవేరుతాయి. అందుకే ఈ ఏడాది గణపతి దీక్ష స్వీకరించాను.

వ్యసనాలకు దూరం

- అభిరామ్, దీక్షాపరుడు



గణపతి మాలధారణ వల్ల మనిషి ప్రవర్తనలో మార్పులు వస్తాయి. వ్యసనాలకు దూరంగా ఉండవచ్చు. ఆరోగ్యం చేకూరుతుంది. నియమాలను నిష్ఠగా పాటిస్తే ఆ భగవంతుని కృపాకటాక్షాలు పొందవచ్చు.

ఆదిదేవుడు అయినందునే

- సతీష్, దీక్షాపరుడు



ఆదిదేవుడు అయినందునే గణపతి దీక్ష స్వీకరించాను. దీక్ష వల్ల భక్తిభావం పెంపొందుతుంది. మంచి ఆలోచనలు వస్తాయి. మంచి నడవడిక అలవడుతుంది. తలపెట్టిన కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగుతాయి.

ఆధ్యాత్మికం

బాధ్రపదం ఎంతో శ్రేష్ఠం

- దుద్దిళ్ల నారాయణశర్మ, వేదపండితులు శ్రీసత్యనారాయణస్వామి దేవాలయం, గూడెం



దండేపల్లి : శ్రావణ మాసం వెళ్లి బాధ్రపదం వచ్చింది. ఈ మాసం పూజలకు, పితృ దేవతారాధనకు ఎంతో శ్రేష్ఠమైంది. బాధ్రపదం చాంద్రమాసం ప్రకారం ఆరో నెల. ఈ మాసంలోని పౌర్ణమి తిథిన చంద్రుడు పూర్వ భాద్ర నక్షత్ర సమీపంలోగాని, ఉత్తరబాధ్ర నక్షత్ర సమీపంలోగాని ఉండడం వల్ల ఈ మాసానికి భాద్రపద మాసం అనే పేరు వచ్చింది. ఇది వర్ష రుతువులో రెండో నెల. భాద్రపద మాసంలోని శుక్ల పక్షం దైవ పూజలకు ప్రత్యేకం. కాగా కృష్ణపక్షం పితృ దేవతల ఆరాధనకు అత్యంత ప్రీతికరమైన కాలంగా పురాణాలు చెబుతున్నాయి. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం మహావిష్ణువు దశావతారాలు ఎత్తిన విషయం అందరికీ తెలిసిందే. దశావతారాల్లో మూడోదైన వరాహ అవతారాన్ని, ఐదోవదైన వామనావతారాన్ని ఈ మాసంలోనే ఎత్తి, దుష్టశిక్షణ గావించారు. అందుకే ఈ మాసంలోనే దశావతర వ్రతంగా చేయాలనేది శాస్త్ర వచనం. ఈ మాసంలో మహిళలు పలు వ్రతాలు పాటిస్తే మంచి పలితం ఉంటుంది. భాద్రపద శుక్ల పక్షం తదియ రోజు హరితాళిక వ్రతం లేదా, సువర్ణ గౌరీ వ్రతం చేయాలి. శివ పార్వతులను పూజించి పదహారు కుడుములు నైవేద్యంగా సమర్పించాలి. ఉండ్రాళ్ల తద్ది, వినాయకచవితి, పరివర్తన ఏకాదశి, వామన జయంతి, అనంతర చతుర్థి తదితర పండుగలు ఈ మాసంలోనే వస్తాయి. బాద్రపద మాసంలో భక్తులు పూజలు చేస్తే ఎంతో పుణ్యఫలం, మోక్షం కలుగుతుంది.

Employee Voice

ఉద్యోగి వాయిస్

ఉమ్మడి సర్వీస్ రూల్స్ తక్షణమే అమలు చేయాలి

జెలంపెల్లి శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా డీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి



మందమర్రి : ఉపాధ్యాయులకు సంబంధించిన ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను తక్షణమే అమలుచేయాలి. ఉద్యోగోన్నతుల ప్రక్రియను వెంటనే చేపట్టాలి. జిల్లాలో ఉద్యోగోన్నతులు లేకపోవడం వల్ల ఉపాధ్యాయులపై పని ఒత్తిడి పెరుగుతున్నది. ఉద్యోగోన్నతులు లేకపోవడం వల్ల వేలాది మంది తమ సర్వీస్ కోల్పోవాల్సి వస్తున్నది. ఉద్యోగోన్నతుల అనంతరం ఏర్పడే ఖాళీలను కాలయాపన లేకుండా డీఎస్సీ ద్వారా భర్తీచేయాలి. తద్వారా ప్రభుత్వ విద్యారంగం మరింత బలోపేతమవుతుంది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఉన్నతీకరించిన ప్రతి యూపీఎస్, హెచ్ఎస్‌లలో పూర్తిస్థాయిలో బోధనాసిబ్బందిని నియమించాలి. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్నభోజనానికి సంబంధించి, విద్యార్థుల వివరాలను కులాలవారీగా అడుగుతున్నారు. ఈ నివేదికలు ఉపాధ్యాయులనూ, విద్యార్థులనూ మానసికంగా క్షోభకు గురిచేస్తున్నాయి. ఈ నిబంధనలను తక్షణమే రద్దు చేయాలి. పెన్షన్ అనేది ప్రతీ ఉద్యోగి హక్కు. సీపీఎస్ పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ విరమణ తర్వాత పరిస్థితి దయనీయంగా మారుతుంది. సీపీఎస్ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలి.

పెన్‌గంగలో దూకి బాలిక ఆత్మహత్య





మృతురాలు నిరోష(ఫైల్), సూసైడ్ నోట్

సిర్పూర్(టి) : మండలంలోని పారిగాం గ్రామానికి చెందిన వెల్మలే నిరోష(17) అనే బాలిక ఇద్దరు యువకుల వేధింపులు భరించలేక లోన వెల్లి గ్రామ సమీపం పెన్‌గంగాలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై ప్రవీణ్ కుమార్ కథనం ప్రకారం... నిరోష ఈ నెల 25(శుక్రవారం) ఇంటి నుంచి బయటకెళ్లింది. కుటుంబసభ్యులు రెండు రోజులుగా ఆమె కోసం గాలించారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం పెన్‌గంగలో మృతదేహం ఆచూకీ లభించింది. కాగా పారిగాంకు గ్రామానికి చెందిన సునీల్, రమేష్‌ల వేధింపుల కారణంగానే నిరోష ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి తండ్రి మోహన్ ఆరోపించారు. ఇంటి వద్ద లభించిన సూసైడ్ నోట్‌లో ఈ మేరకు సమాచారం ఉందని ఆయన తెలిపారు. వారితో పాటు అదే గ్రామానికి చెందిన ప్రకాష్, రేఖబాయి, పుష్ప ఆత్మహత్యకు కారణమని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సంఘటన స్థలాన్ని రూరల్ సీఐ ప్రసాద్‌రావు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.

జ్వరాలతో గిరిజనులు విలవిల



జ్వరంతో బాధపడుతున్న మహిళ

కాసిపేట: మండలంలోని గిరిజన గ్రామాల్లో జ్వరాల భారిన పడి గిరిజనులు విలవిలలాడుతున్నారు. తీవ్ర జ్వరంతో గురువాపూర్‌కు చెందిన నైతం గంగు (60) జ్వరంతో ఆదివారం మృతి చెందింది. అదే గ్రామానికి చెందిన కోట్నక మాదుబాయ్, ఆత్రం గిరుజుబాయ్, కురిసెంగ కవితలు జ్వరాన బారిన పడి తీవ్ర అస్వస్థకు గురయ్యారు. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గురువాపూర్‌లో వైద్య సిబ్బంది పట్టించుకోక పోవడంతో జ్వరాలు విజృంభిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు గిరిజన గూడాల్లో అపరిశుభ్రత నెలకొంది. దీని వల్లే జ్వరాలు వ్యాపిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారు లు గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చే యాలని గిరిజన సంఘాల నాయకులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



మృతి చెందిన నవీన్

నస్పూర్: నస్పూర్ వద్ద జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృత్యువాత పడ్డాడు. మోటర్ సైకిల్, టాటా ఏస్ వాహనాలు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుడు సంగ నవీన్ (24) వేమనపల్లి మండలం సోమనపల్లి గ్రామానికి చెందిన వాడని. సీసీసీ ఎస్సై దత్తాద్రి తెలిపారు. సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. నవీన్ కాలు, చెయ్యి విరిగి తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే అంబులెన్స్‌లో మంచిర్యాల ప్రభుత్వ ఏరియా అసుపత్రికి తరలించారు. అప్పటికే తీవ్ర గాయాలతో బాధ పడుతున్న నవీన్ రాత్రి 9గంటల ప్రాంతంలో మృతి చెందాడు. కాగా మృతుడు ప్రయాణిస్తున్న మోటర్ సైకిల్ అతనిదీ కాదని గుర్తించారు. అయితే మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో ఒక హో టల్ ఎదుట నిలిపి ఉన్న మోటల్ సైకిల్ కనిపించకుండా పోయింది. సదరు మోటర్ సైకిల్ యాజమాని నర్సయ్య పట్టణ పోలీసులకు పిర్యాదు చేశాడు. సాయంత్రం వేళలో అదే మోటర్ సైకిల్ ప్రమాదానికి గురైంది. ఈ విషయంపై మంచిర్యాల ఇన్‌చార్జి సీఐ ప్రమోద్‌రావును వివరణ కోరగా పట్టణంలో కనిపించకుండా పోయిన మోటర్ సైకిల్, ప్రమాదానికి గురైన మోటర్ సైకిల్ ఒకటేనని చెప్పారు. ఇక్కడ కనిపించకుండా పోయిన మోటర్ సైకిల్‌ను దొంగిలించి తీసుకెళ్ళుతున్నడా, లేదా మరెవరైనా దొంగిలించి ఇచ్చారా అన్న కోణంలో విచారణ జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల రూరల్ సీఐ ప్రమోద్‌రావు, సీసీసీ ఎస్సై దత్తాద్రి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థిని మృతి

● అధికారుల నిర్లక్ష్యమేనని బంధువుల ఆందోళన





మృతి చెందిన అఖిల, ఆందోళన చేస్తున్న ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు

చెన్నూర్: పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఓ చిన్నారి మృతిచెందింది. ఈ నెల 18 నుంచి జ్వరంతో బాధపడుతూ కన్నుమూసింది. పాఠశాల నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే బాలిక మృతిచెందిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన చేపట్టారు. జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన అఖిల పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నది. ఆమెకు ఈ నెల 18 న జ్వరం సోకగా, పాఠశాల నిర్వాహకులు చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, చికిత్స చేయించారు. జ్వరం తీవ్రం కావడంతో విద్యార్థిని తల్లితండ్రులకు సమాచారం అందించి మంచిర్యాల తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో అక్కడి వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోని లోటస్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు, తీవ్ర జ్వర ప్రభావంతో కాలేయం, కిడ్నీలు దెబ్బతిన్నాయని తెలిపారు. ఈక్రమంలో చికిత్స పొం దుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది. దీంతో గురుకుల పాఠశాల అధికారుల నిర్లక్ష్య వల్లే అఖిల మృతి చెందిందని ఆరోపిస్తూ సోమవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు మృతదేహంతో ఆందోళనకు దిగారు. పాఠశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం మూలంగానే అఖిల మృతి చెందిందని ఆరోపించారు. తహసీల్దార్ దిలీప్‌కుమార్, సీఐ వెంకటరమణ అక్కడికి చేరుకొని చర్చలు జరిపారు. అనంతరం విద్యార్థిని మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. అక్కడ రహదారిపై బైఠాయిం చారు. జిల్లా కలెక్టర్‌తో పాటు సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు వచ్చే వరకు అందోళన విరమించేది లేదంటూ పట్టుబట్టారు. విద్యార్థిని కుటుంబానికి రూ. 30 లక్షల ఎక్స్‌గ్రేషియా, మూడు ఎకరాల ప్రభుత్వ భూమితో పాటు కుటుంబంలో ఒక్కరికి ఉ ద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాల అధికారుల పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నేతకాని మహార్ కుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు దుర్గం గోపాల్, యూత్ అధ్యక్షుడు దుర్గం సంతోష్, గోపాల్, యువరాజ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

జన్నారం : మండలంలోని మొర్రిగూడెం వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పక్కా సమాచారం మేరకు ఎస్సై రమేష్‌గౌడ్ పట్టుకొని తహసీల్దార్ మనోహర్‌రావు ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ రవాణా, డంప్‌కు పాల్పడ్డా చర్యలు తీవ్రతరంగా ఉంటాయని తెలిపారు.

కిరాణా దుకాణాల్లో పోలీసుల తనిఖీలు

● నిషేధిత గుట్కా, అంబార్ ప్యాకెట్లు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న గుట్కాలు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని కొత్తరోడ్ ఏరియాలోని కిరాణా దుకాణాలను సోమవారం పోలీసులు తనిఖీ చేశారు. ఎస్సై రవిప్రసాద్ ఆధ్వర్యంలో సముద్రాల బాపుజీ కిరాణా దుకాణంలో తనికీ చేయగా నిషేధిత గుట్కా అంబార్, విమల్ ప్యాకెట్లు లభించాయి. ఈ మేరకు పోలీసులు వాటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అలాగే అదే ఏరియాలో కోడూరి రవీందర్ అనే వ్యక్తికి చెందిన మమత కిరాణా షాపులో అంబార్, విమల్, తంబాకు, మాధవి పుల్‌చాప్ ప్యాకెట్లను స్వాధీనపర్చుకున్నారు.

ముగ్గురు రౌడీ షీటర్ల బైండోవర్

కాసిపేట: కాసిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముగ్గురు రౌడీ షీటర్లను మంగళవారం తహసీల్దార్ కవిత ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. మండలానికి చెందిన గిన్నె సతీష్ బెల్లంపల్లి మండలం సుబ్బరావుపల్లికి చెందిన శివరాత్రి నారాయణ, శివరాత్రి ప్రసాద్‌ను బైండోవర్ చేశామని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదనే ఉద్దేశంతో ముందస్తుగా బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

కెరమెరి : మండలంలోని జన్కాపూర్ గ్రామానికి చెందిన బానోత్ చంద్రకళ(40) మద్యానికి బానిసై ఆదివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబీకుల కథనం ప్రకారం... చంద్రకళ కొంత కాలంగా మద్యానికి బానిస కావడంతో భార్యభర్తల మధ్య తరుచూ గొడవ జరగుతున్నాయి. దీంతో మనస్తాపం చెందిన ఆమె పురుగుల మందు తాగింది. బంధువులు గమనించి కెరమెరి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం కాగజ్‌నగర్‌కు తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందింది. మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

రైలు నుంచి పడి ఒకరికి తీవ్ర గాయాలు

మంచిర్యాల క్రైం : మంచిర్యాల రైల్వే గేట్ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైనట్లు రైల్వే ఎస్సై జితెందర్ రెడ్డి తెలిపారు. వరంగల్‌లోని శివనగర్‌కు చెందిన సందెల రాంబాబు పని నిమిత్తం మంచిర్యాలలో బంధువుల ఇంటికి వచ్చాడు. తిరుగు ప్రయాణంలో జీటీ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కాడు. రైలులోని సాధారణ బోగిలో రద్దీ ఎక్కువగా ఉండటంతో ద్వారం వద్ద నిలుబడి ఉన్నాడు. కాగా ప్రమాద వశాత్తు రైల్వే గేట్ వద్ద రైలు నుంచి పడడంతో అతనికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించడంతో సిబ్బంది ప్రభుత్వ ఏరియాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం సోమవారం వరంగల్‌కు తరలించారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

కావలెను

మంచిర్యాల పట్టణంలోని నార్లాపూర్ ఫైనాన్స్ నందు పని చేయుటకు పీజీ చేసి కంప్యూటర్, ట్యాలీ కలిగినవారు అయిఉండి. లోకల్ వారికి ప్రాధాన్యత. ఇంటర్వ్యూ తేదీ :31-08-2017 సం. 8341190396

AJK-391494

లెక్చరర్ ట్రైనింగ్

★ **లెక్చరర్స్‌కు శిక్షణ** :- నీట్, జెఇఇ, మెయిన్స్, లెక్చరర్స్‌కు & ఐఐటి ఫౌండేషన్ టీచర్స్ మరియు ప్రిన్సిపాల్స్‌కు శిక్షణ ఇవ్వబడును. **బలరాం:9885526890.** **facultypoint@gmail.com.**

AJH-11522

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులు/సంవత్సర చందాదారులుగా చేరాలనుకుంటూన్నారా! అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణిలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11274
బ్రాంచ్ మేనేజర్ : 99854 11271

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

సీసీసీ కార్నర్‌లో గుంతల పూడ్చివేత

నస్పూర్: నస్పూర్ మండలం సీసీసీ కార్నర్‌లో మిషన్ భగీరథ పనుల తవ్వకాల వలన ఏర్పడిన గుంతలను మంగళవారం నస్పూర్, తీగల్‌పహాడ్ గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో పూడ్చివేశారు. గుంతల వలన రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రజల నుంచి పిర్యాదులు రావడంతో యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. గణేష్ నిమజ్జన శోభయాత్ర కూడా ఇదే మార్గంలో ఉన్నందున పనులను త్వరితగతిన పూర్తి చేశారు. వర్షం కురిస్తే పరిసర ప్రాంతం పూర్తిగా బురదమయం అవుతుంది. కార్యక్రమంలో నస్పూర్, తీగల్‌పహాడ్ సర్పంచ్‌లు వెల్పుల రాజేశం, తేలేటి కిష్టయ్య, ఉపసర్పంచ్ తిరుపతి, ఎంపీటీసీ హైమద్, కార్యదర్శి బాపురావు తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని వినతి

మంచిర్యాల రూరల్: మంచిర్యాల, కుమ్రంభీం జిల్లాలకు సంబంధించి మంచిర్యాల జిల్లా కేంద్రంగా నూతన యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ సోమవారం ఏబీవీపీ నాయకులు మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బొలిశెట్టి అశ్విన్ రెడ్డి మాట్లాడారు. జిల్లాలోని డిగ్రీ, పీజీ కళాశాలలను కేయూకు అనుబంధంగా కొనసాగించాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చిన విధంగా మంచిర్యాల, కుమరంభీం జిల్లాల్లో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కోరారు.

కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోగె ప్రశాంత్‌బాబు, నాయకులు ఈసారపు సాయి కృష్ణ, నగర కార్యదర్శి చేరాల వంశీ, జోనల్ ఇన్‌చార్జి అల్లం పవన్, రాం విలాస్, యాదగిరి నరేష్, ప్రవీణ్, సాయికుమార్, వినయ్, రాజు పాల్గొన్నారు.

అలరించిన ఫ్రెషర్స్‌డే వేడుకలు

దండేపల్లి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండర్ ఇయర్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు నిర్వహించిన స్వాగతోత్సవ కార్యక్రమం(ఫ్రెషర్స్ డే) వేడుకలు అలరించాయి. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మధార్‌గౌడ్ మాట్లాడుతూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే విద్యార్థులు ఉన్నత రంగాలల్లో రాణించవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

దండేపల్లి: ఇంటింటా తప్పని సరిగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని దండేపల్లి మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు ఆకుల రాజేందర్ అన్నారు.

స్వచ్ఛ భారత్ పథకం ద్వారా మూడో విడత ఓడిఎఫ్ కింద ఎంపికైన తాళ్లపేట, మామిడిపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు సోమవారం మరుగుదొడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో తాళ్లపేట, మామిడిపల్లి సర్పంచ్‌లు లింగారావు, త్రిమూర్తి, ఎంపీటీసీ సుజాత-తిరుపతి, నాయకులు పెద్దిరాజు, దయాకర్, రవి, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, నయూమ్ పాల్గొన్నారు.

'వికలాంగులను చేరదీసి ఆదరించాలి'

దండేపల్లి: వికలాంగు పిల్లలను చిన్న చూపు చూడకుండా చేరదీసి వారిని ఆదరించాలని ఎంఈవో బొలిశెట్టి రాజయ్య, డయాసిస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఫా. రోబిన్ అన్నారు. డయాసిస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దండేపల్లిలోని భవిత కేంద్రంలో వికలాంగు విద్యార్థిని గర్షకుర్తి అంజలికి సోమవారం వీల్‌చైర్‌ను సంస్థ డైరెక్టర్ రోబిన్, ఎంఈవో రాజయ్య అందజేశారు. ఈసందర్భంగా భవిత కేంద్రంలో ప్రత్యేక వికలాంగుల పిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం పోతు అనూషకు రూ. 800, బద్రి అనూషకు రూ. 1300, రోహిత్‌కు రూ. 1500 మెడికల్ అలవెన్స్‌లను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అక్కల మల్లేశం, దండేపల్లి భవిత కేంద్రం ఐఈడి రిసోర్స్ పర్సన్లు రాయమల్లు, డయాసిస్ సంస్థ కో ఆర్డినేటర్ సత్యం, ఆనిమేటర్ రాధిక ఉన్నారు.

డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

జన్నారం: మంగళవారం డిప్యూటీ సీఎం మండల పర్యటన నిమిత్తం ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాట్లను పరిశీలించారు. మొదటగా డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి వచ్చే కాన్వాయి పార్కింగ్ స్థలం, సభా స్థలం, ప్రారంభోత్సవ ఏర్పాట్లను అక్కడున్న అధికారులకు సూచించారు. ప్రతీ కార్యకర్త ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలన్నారు. ఆమె వెంట ఎస్సై రమేష్‌గౌడ్, మండల అధ్యక్షులు రాజరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి జాడి గంగాధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సతీష్, నాయకులు వినయ్, రాజ్‌నాయక్, సత్యం, సతీష్, పశువుల్ల, జనార్ధన్, భరత్‌కుమార్, మున్వర్ ఉన్నారు.

నేడు డిగ్రీ కళాశాలలో అష్టావధానం

లక్సెట్టిపేట: మంగళవారం లక్సెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవధాని రత్నముద్దు రాజయ్య సమక్షంలో అష్టావధాన కార్యక్నమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చక్రపాణి తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆసక్తి గల కవులు కళాకారులు, విద్యార్థులు పోటిలో పాల్గొనుటకై కళాశాల తెలుగు అధ్యాపకులు పట్వర్ధన్‌ని సంప్రదించాలన్నారు.

గౌరీపుత్రుడికి ఘనమైన పూజలు

దండేపల్లి: వినాయక నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకోని దండేపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడలా నెలకొల్పిన విఘేశ్వరుని విగ్రహాల వద్ద ఉత్సవ నిర్వహాకులు, భక్తులు ప్రతినిత్యం వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం మండలంలో ఉదయం నుంచి వినాయక మండపాల వద్ద భక్తుల సందడి నెలకొంది.



మ్యాదరిపేట గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు, శ్రీరాంపూర్‌లో పూజలు నిర్వహిస్తున్న సీఐ, ఎస్సై

● హాజీపూర్ మండలంలో..

మంచిర్యాల రూరల్ : హాజీపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం వినాయక నవరాత్రుల్లో భాగంగా మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు గ్రామసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముల్కల్ల గ్రామంలో శివ పార్వతి, శివ గణేష్ భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

● నస్పూర్ మండలంలో..

నస్పూర్: నస్పూర్ మండలంలో నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతి మండళ్ళ వద్ద సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున మండళ్ళకు వచ్చి గణపతిని దర్శించుకున్నారు. నస్పూర్‌కాలనీ హౌజింగ్ బోర్డు కాలనీ లక్ష్మీగణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. నస్పూర్ కాలనీ అభ యాంజనేయ స్వామి దేవాలయంలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

● లక్సెట్టిపేట మండలంలో..

లక్సెట్టిపేట: లక్సెట్టిపేట పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో వినాయక పూజలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్‌లోని వినాయకునికి ఎంపీపీ కట్ల చంద్రయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీ నగర్ వినాయక భక్తమండలి ఆధ్వర్యంలో ఊత్కూర్ గ్రామంలోని భగత్‌సింగ్ నగర్ కాలనీకి చెందిన నిరుపేదల గుడిసెల వద్ద భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

● పోలీసుల ఆధ్వర్యంలో..

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ బస్టాండ్ ఏరియా గణేష్ మండపం వద్ద సోమవారం శ్రీరాంపూర్ సీఐ రాములు నాయక్, ఎస్సై రవిప్రసాద్ వేదపండితుడు వంశీశర్మ ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సాదుల వీరభద్రస్వామి, కార్యదర్శి అభిమన్యు, కోశాధికారి రావి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుల వృత్తులను ప్రోత్సహించడమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే దివాకర్‌రావు

లక్సెట్టిపేట: తెలంగాణలోని వెనకబడిన కులాల వృత్తులను ప్రోత్సహించడమే ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకున్నదని మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు పేర్కొన్నారు. సోమవారం లక్సెట్టిపేట మండలంలోని వెంకట్రావ్‌పేట గ్రామంలోని గొల్లకురుమకు చెందిన 42మంది లబ్ధిదారులకు 21గొర్రెల చొప్పున పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కుల వృత్తులను పట్టించుకోక పోవడం మూలాన వారంతా అబివృద్ధికి నోచుకోలేకపోయారన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ అధ్యక్షుడు కేతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జడ్‌పీటీసీ చుంచు చిన్నయ్య, ఏఎంసీ చైర్మన్ తిరుపతి, వైస్ ఎంపీపీ పాదం శ్రీనివాస్, సర్పంచ్ లింబాద్రి, యాదవసంఘం జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య, సంఘం మండల అధ్యక్షుడు మెరుగు సతీష్‌యాదవ్, నాయకులు ఏసన్న, లింగన్న, షాహిద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

గ్రామ పంచాయతీ ఉద్యోగుల కార్యవర్గం

దండేపల్లి : దండేపల్లి మండల తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ కమిటీని సోమవారం దండేపల్లిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడిగా వెల్గనూర్‌కు చెందిన గోళ్లపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా గుడిరేవుకు చెందిన పుట్టపాక రమేష్ ఎన్నికయ్యారు.

ప్రధాన కార్యదర్శిగా గూడెంకు చెందిన భేర సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా మామిడిపల్లికి చెందిన కస్తూరీ రాజన్న, కోశాధికారిగా తాళ్లపేటకు చెందిన కంది శ్రీనివాస్ నియమితులయ్యారు.

ఇద్దరి బైండోవర్

మంచిర్యాల రూరల్ : హాజీపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుడిపేట గ్రామానికి చెందిన బయ్యు మధూకర్, వేంపల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి రమేష్‌లను బైండోవర్ చేసినట్లు హాజీపూర్ ఎస్సై తహసినోద్దీన్ సోమవారం తెలిపారు. మధూకర్ గతంలో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకపరిచాడన్నారు. అదే విధంగా నాగిరెడ్డి రమేష్ కల్తీ నూనె విక్రయాలకు పాల్పడుతున్న నేపథ్యంలో వీరిద్దరిని అరెస్టు చేసి తహసీల్దార్ మోహన్‌రెడ్డి ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

నస్పూర్: మండలంలోని తీగల్‌పహడ్ పంచాయితీ పరిధిలోని జ్యోతినగర్‌లో సోమవారం మ్యాక్స్‌కేర్ అసుపత్రి కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. దాదాపు 200 మంది రోగులను పరిక్షించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు కోటేశ్, రాఘవరావు సిబ్బంది కిరణ్‌కుమార్, కమాలాకర్, సతీష్‌కుమార్, వంశీ, సందీప్, నిర్మలా, రజినీ పాల్గొన్నారు.

'కల్లబొల్లి మాటలతో కాలక్షేపం చేస్తున్న ప్రభుత్వం'

దండేపల్లి: అధికారం చేపట్టి మూడేళ్లు గడుస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కాలక్షేపం చేస్తూ, ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తోందని మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని వెల్గనూర్‌లో పర్యటించారు. గ్రామంలోని ఆయన సతీమణి సురేఖతో కలిసి ప్రజల వద్ద వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 2 లక్షల వరకు పంట రుణాలను రైతులకు ఒకే దఫాగా మాఫీ చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గడ్డం త్రిమూర్తి, బండ ఉదయ్, బిల్ల కూరి శంకరయ్య, చుంచు శ్రీనివాస్, పర్వా కాంతయ్య, అక్కల కృష్ణ, చెన్నయ్య, బుచ్చన్న,నరేష్, గోపి, వెంకటేష్, బాస్కర్, సత్తయ్య ఉన్నారు.



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ప్రేంసాగర్‌రావు

'చిన్నారులకు ఎంఆర్ టీకాలను తప్పనిసరిగా వేయించాలి'

మంచిర్యాల రూరల్ : చిన్నారులకు ఎంఆర్ టీకాలను తప్పనిసరిగా వేయించాలని టీఎస్‌ఎస్‌పీ 13వ బెటాలియన్ కమాండెంట్ జీవీఎస్ మూర్తి అన్నారు. సోమవారం హాజీపూర్ మండలంలోని గుడిపేటలో గల టీఎస్‌ఎస్‌పీ బెటాలియన్‌లో చిన్నారులకు ఎంఆర్ టీకాల కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అధనపు కమాండెంట్ తాజోద్దీన్, వైద్యులు, పోలీస్ కుటుంభీకులు పాల్గొన్నారు.

హాజీపూర్ మండలం వేంపల్లిలో సోమవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ టీకాలను ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టీకాలు వేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ అర్చన, సర్పంచ్ డేగ బాపు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

మందమర్రి: ప్రతిఒక్కరు యోగా చేసినట్లయితే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మందమర్రి జీఎం రాఘవులు తెలిపారు. సోమవారం స్థానిక యోగా కేంద్రంలో సింగ రేణి మాజీ జీఎం మల్లికార్జునరావు దంపతుల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న యాంత్రీకరణతో మనిషి జీవన ప్రమాణాలు తగ్గుతున్నాయని ఆరోగ్యంగా ఉండేందుకు ధ్యానం అవసరం అన్నారు. కోట్ల సంపదలు ఉన్న ఆరోగ్యంగా లేకపోతే అది వృధానే అని తెలిపారు. యోగాతో ఎలాంటి వ్యాధినైనా జయించ వచ్చునని అన్నారు. యోగాతో అనేక ఉపయోగాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, వారి కుటుంబాలు పాల్గొన్నారు.

ఘనంగా విఘ్నేశ్వరుడికి పూజలు

మందమర్రి రూరల్: నవరాత్రులలో భాగంగా కొలువుదీరిన వినాయకుడికి మండపాల వద్ద భక్తులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. స్థానిక రెండవ జూన్‌లోని వినాయక మండపం వద్ద సోమవారం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పాత బస్టాండ్, యాపల్, అందుగులపేట, సారంగపల్లిలో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి పలు రకాల నైవేధ్యం చేసి పలువురికి అందజేశారు.

జైపూర్‌లో..

జైపూర్: మండలంలోని ఇందారం గ్రామంలో గల హనుమాన్ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణేష్ మండలి వద్ద సోమవారం అన్నదానం చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామానికి చెందిన గడ్డం సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో యువకులు భక్తులకు అన్నదానం చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలల్లో ఏర్పాటుచేసిన గణపతుల వద్ద అన్నదానం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

రామకృష్ణాపూర్‌లో..

రామకృష్ణాపూర్: పట్టణంలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద భక్తి శ్రద్ధలతో సోమవారం కుంకుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అల్లూరి సీతా రామరాజు నగర్‌లో ఏర్పాటుచేసిన మండపం వద్ద సర్పం చ్ జాడీ శ్రీనివాస్, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ఇందిరానగర్‌లో ఏర్పాటు చేసిన మండపం వద్ద మహిళలు అధిక సంఖ్యలో కుంకుమ పూజలు నిర్వహించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఆయా మండపాల వద్ద నిర్వహకులు అన్నదాన కార్య క్రమాలు చేపట్టారు.



ఆర్కేపీ ఇందిరానగర్‌లో కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు, ఇందారంలో అన్నదానం చేస్తున్న యువకులు

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

భీమిని: మండలంలోని చిన్నగుడి పేటకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిం చాలని కోరుతూ సోమవారం గ్రామస్థులు, విద్యార్థులు మంచిర్యాల ఆర్టీసీ డివిజినల్ మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. ప్రతీరోజూ ఉదయం 8.30 గంటలకు చిన్నగుడిపేట నుంచి మంచిర్యాల బస్సు సౌకర్యం కల్పించినట్లయితే విద్యార్థులు సౌకర్యంగా ఉంటుందని వారు తెలిపారు. గతంలో గ్రామానికి ఉదయం 8.30వచ్చే బస్సు సమయం ఉదయం 9.30 రావడంతో కళాశాలకు వెళ్లే విద్యార్థులు సమయానికి చేరుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. ఇదే విషయమై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే. నరేష్, బి. మౌనిక, ఏ. మౌనిక, బోనగిరి గణేష్, ఎలుక సాయి, దోని సాయి, రామకృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలని వినతి

కోటపల్లి: అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న మండలంలోని కొల్లూరు ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మయ్యను విధుల నుంచి శాశ్వతంగా తొలగించాలని గ్రామ సర్పంచ్ బాపు ఆధ్వర్యంలో వార్డు సభ్యులు సోమవారం డీఆర్‌డీఓ వెంకటికి వినతి పత్రం అందజేశారు. ఉపాధిహామీ పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ పలు అక్రమాలకు పాల్పడిన విషయం సామాజిక తనిఖీలో బయటపడగా అధికారులు అతనిపై తాత్కాలిక వేటు వేశారని కాని శాశ్వతంగా తొలగించి నిబంధనల ప్రకారం మరొకరిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణదాస్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోటపల్లి: వ్యవసాయం రంగంలో ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మోడెం జయలక్ష్మి అన్నారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా మండలంలోని జనగామ గ్రామానికి చెందిన కోర్టి వెంకటి అనే రైతుకు మంజూరైన మినీ ట్రాక్టర్‌ను సోమవారం పంపిణీ చేసి ఆమె మాట్లాడారు. వ్యవసాయ రంగంలో అనేక సాంకేతిక పరికరాలు వచ్చాయని రైతులకు 50 శాతం సబ్సీడీపై పరికరాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, సర్పంచ్ చంద్రయ్య, మండల వ్యవసాయ అధికారి మహేందర్, నాయకులు గట్టాగౌడ్, రైతులు పాల్గొన్నారు.

మంచినీటి కొరతను తీర్చాలి



మున్సిపల్ ఏఈకి వినతి పత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

మందమర్రి రూరల్: పట్టణంలో మంచినీటి కొరత తీర్చడంతోపాటు పారిశుధ్య నివారణ చర్యలు తీసుకోవాలని సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో మున్సిప ల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ ఏఈ అచుత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులు, చెన్నూర్ ఇన్‌చార్జి దీక్షిత్‌లు, దళిత మోర్చ ప్రధాన కార్యదర్శి మోహన్, పట్టణ అధ్యక్షుడు నరేష్ మాట్లా డుతూ మున్సిపాలిటీలోని 12 వార్డులలో మంచినీటి కొరత తీవ్రంగా ఉందన్నారు. 15రోజులకు ఒకసారి నల్లా నీరు వస్తుందని ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణంలో ఎక్కడ చూసిన చెత్తకుప్పలు పేరుకుపోయి, పందులు స్వైరవిహారం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పందులు తిరగడంతో మెదడువాపు లాంటి వ్యాధులు విజృంభిస్తున్నాయని అన్నారు. మురుగు కాలువలలో దోమల మందు పిచికారి చేయకపోవడంతో డెంగ్యూ మలేరియాలాంటి విషజ్వరాలు సోకి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే పారిశుధ్య నివారణ చర్యలు తీసుకోవాలని మంచినీరు ప్రతి రోజు వచ్చే విధంగా చూడాలని లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేకల రమేష్, దుర్గరాజ్, మార్తకుమారస్వామి, కీర్తి శ్రీనివాస్, అల్లంల నగేష్, తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి మండలంలో భారీ వర్షం

కోటపల్లి: మండలంలో సోమవారం భారీ వర్షం కురిసింది. కన్నెపల్లి మండల కేంద్రం, రెబ్బెన, జెజ్జరవె ల్లి, జన్కాపూర్, వీరాపూర్ గ్రామాలలో మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఏదుల బంధం గ్రామం వద్ద తమ్మడి వాగు పొంగిపొర్లడంతో వంతెన నీటమునిగి రాకపోకలు నిలిచిపోయాయి. పంగిడిసోమారంలోని పాలవాగు, నక్కలపల్లి రహదారిలోని లోత్తొర్రె, బ్రాహ్మ నపల్లి వాగులు పొంగిపొర్లాయి. అయితే సాయంత్రం వరకు వరదనీరు తగ్గడంతో ఈ గ్రామాలకు రాకపోకలు సాగగా ఏదులబంధం వద్ద మాత్రం వరద ఉధృతి రాత్రి వరకు కొనసాగుతుండటంతో ఎటు వాహ నాలు అటే నిలిచిపోయాయి. దీంతో ఏదులబంధం అవతలి సిరుసా, పుల్లగామ, ఆల్గామ, జనగామ, వెంచ పల్లి గ్రామాల ప్రజల ఇబ్బందులపాలయ్యారు. మండలంలోని నాగంపేట - బొప్పారం రహదారిలోని వంతెన కోతకు గురికాగా ఎంపీడీఓ ఎంఏ. అలీం పరిశీలించారు. ఈ వంతెనపై ప్రయాణించే వాహనాలను ప్రమాదం పొంచివుండటంతో ప్రమాద హెచ్చరికల బోర్డులతో పాటు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ఎంపీడీఓ అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా పీఆర్‌ఏఈ కరంజ్యోతి, కార్యధర్శి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



వంతెనను పరిశీలిస్తున్న ఎంపీడీఓ తదితరులు

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పెంచాలి

మందమర్రి రూరల్: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పెంచాలని మండల విద్యాధికారి జాడి పోశయ్య సూచించారు. సోమవారం మండలంలోని వెంకటాపూర్ ఎమ్మెల్యే కాలనీలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఇంగ్లీష్, గణితం, తెలుగు సబ్జెక్టులకు సంబంధించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి పరీక్షించారు. విద్యార్థులు చెప్పిన జవాబులతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యం పెంచే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేషం, ఉపాధ్యాయులు రాంమూర్తి పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభలు

మందమర్రి రూరల్: ఎస్సీ కార్పోరేషన్ 2017-18 సంవత్సరానికి రుణాల కోసం ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఎంపిక కోసం సోమవారం ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. మండలంలోని వెంకటాపూర్, సారంగపల్లి, చిర్రకుంట, మామిడిగట్టు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం సబ్సిడీ రుణాలను అందజేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మనోహర్‌రావు, సంజీవరావు, పంచాయతీ కార్యధర్శులు, బ్యాంకు అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు డిమాండ్‌తో చేపట్టిన ధర్నా విజయవంతం చేయండి

జైపూర్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేయాలనే డిమాండ్‌తో హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎస్ తెలంగాణ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు గాదె మహిపాల్ కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం సభ్యులతో కలిసి మహాధర్నా పోస్టర్లు ఆవిష్కరించారు. సెప్టెంబర్ 1న చేపట్టిన ధర్నా కార్యక్రమానికి సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం సభ్యులు భారీగా తరలిరావాలని కోరారు. జిల్లా కార్యదర్శి నాగేందర్, నాయకులు బడిగి కృష్ణ, సతీష్ కుమార్, శంకరయ్య. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సీపీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

భీమినిలో..

భీమిని: తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 1న హైదరాబాదులో చేపట్టే మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోషం గోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహాధర్నా పోస్టర్లను సోమవారం నెన్నెల మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి తోకల రాజేశం, సీపీఎస్ జిల్లా కార్యదర్శి తుమ్మ వెంకటేశం మండల ఉపాధ్యాయులు యాదవేని చంద్రమోహన్, రత్నం సంజీవ్, దండవేని మల్లేష్, దేవ మహేష్, నల్ల స్వప్న, రజీత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1వ తేదీన సీపీఎస్ రద్దు కోరుతూ సామూహిక సెలవు మంజూరుకు సోమవారం భీమిని మండల ఉపాధ్యాయులు మండల కేంద్రంలోని ఎంమ్మార్సీలో ఎంఈఓ మహేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉపాధ్యయ మండల అధ్యక్షుడు దార రమేష్, టీపీయూఎస్ మండల అధ్యక్షుడు ఎం. తిరుపతి, ఎస్సీ, ఎస్టీ టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు కే. రవీ, పీఈటీఏ మండల అధ్యక్షుడు ఏ. సాంబమూర్తి, ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివా స్, చంద్రశేఖర్, రామయ్య, పర్వీన్, రశీదా పాల్గొన్నారు.

జోనల్ స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

జైపూర్: మండలంలోని ఇందారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సుదర్శన్ తెలిపారు. ఈనెల 26న శ్రీరాంపూర్ విశ్వశాంతి పాఠశాలలో నిర్వహించిన మంచిర్యాల జోన్ అండర్ 17సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థుల కబడ్డీ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. పాఠశాల నుంచి పాల్గొన్న విద్యార్థుల్లో బాలురలు షారూఖ్, నవీన్‌తోపాటు విద్యార్థినులు సాయిదీపిక, హారిక జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ మేరకు పాఠశాల విద్యాకమిటీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

నేడు డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి పర్యటన

కాసిపేట: మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభించేందుకు డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి మంగళవారం మండలానికి రానున్నట్లు జడ్పీటీసీ రౌతు సత్తయ్య తెలిపారు. కళాశాల ప్రారంభం ఇప్పటికి రెండుసార్లు వాయిదా పడిందని అన్నారు. ఈసారి కడియం శ్రీహరి కళాశాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీంతో విద్యార్థుల ఇబ్బందులు తీరనున్నాయని ఆయన అన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాల్లో అవకతవకలు

● విచారణ జరిపించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న మాల మహానాడు నాయకులు

బెల్లంపల్లి టౌన్: ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికలో అర్హులైనవారికి అన్యాయం జరుగుతుందని ఈ విషయమై విజిలెన్స్ విచారణ జరిపించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని రాజనర్సు, పట్టణ అధ్యక్షుడు కాసర్ల యాదగిరి, నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్‌లు తెలిపారు. బెల్లంపల్లితోపాటు జిల్లాలోని వివిధ పట్టణాల్లో ఎస్సీ కార్పొరేషన్ రుణాలలో దళారులు పేదల నుంచి రుణాలు ఇప్పిస్తామని చెప్పి లక్షకు 20వేలు ముడుపులు తీసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. ఈ విషయమై ఎస్సీ కార్పొరేషన్ అధికారులతోపాటు బ్యాంకు సిబ్బంది హస్తం ఉందని వారు ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోకుంటే కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరవధిక ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ మాలమహానాడు నాయకులు పుల్లయ్య, మురళి, తదితరులు పాల్గొన్నారు.

నేతకాని కులస్థులకు 25 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

బెల్లంపల్లి టౌన్: రాష్ట్రంలో నేతకాని కులస్థులకు 15శాతం రిజర్వేషన్ మాత్రమే అమలు పరుస్తున్నారని ఈ రిజర్వేషన్ 25 శాతానికి పెంచి అట్టడుగున ఉన్న నేతకానిలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ నేతకాని ఇంకర్ మహార్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి నర్సయ్య తెలిపారు. సోమవారం బెల్లంపల్లిలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 15 లక్షల మంది నేతకాని కులస్థులున్నారని, వారికి నేటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక పేదరికంలో గడుపుతున్నార న్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న నేతకానిలు సంక్షేమ పథకా లు అందక తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. నేతకాని కులస్థులను సంఘటితం చేసేందుకు అన్ని జిల్లాలలో పర్యటించి నూతన కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావే శంలో నేతకాని ఇంకర్ మహార్ సంఘం రాష్ట్ర కార్యదర్శి నర్సయ్య, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాజం, జిల్లా నాయకులు కోట అశోక్, శ్రీనివాస్, మండల అధ్యక్షుడు హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

దేవులపల్లి వెంకటేశ్వర్‌రావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

బెల్లంపల్లి టౌన్: భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైఖ్యత కేంద్రం ఏర్పాటు కోసం తమ ప్రాణాలు అర్పించిన దేవులపల్లి వెంకటేశ్వర్‌రావు, నాగిరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర కార్యదర్శి జి. వెంకటాద్రి కోరారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీలను ఏకం చేసేందుకు వారు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని ఎస్ఐజీకేఎస్ కార్యాలయంలో వెంకటేశ్వర్, నాగిరెడ్డిల శత జయంతి సభను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకటాద్రి మాట్లాడుతూ నైజాం, రజాకారుల దోపిడీలను ఆనాడు ఇద్దరు నాయకులు ప్రజలను చైతన్యవంతం చేసి కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు నాంధిగా నిలిచారని తెలిపారు. వారి ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా తెలంగాణ సింగరేణి కార్మిక సంఘం అధ్యక్షుడు రాజన్న, ఎస్ఐజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మల్లేష్, జిల్లా కార్యదర్శి మహేందర్, నాయకులు శంకర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపైనే చెత్త..

● పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు ● ఆందోళనలో ప్రజలు



బెల్లంపల్లిలోని మహ్మద్‌కాసీం బస్తీలో రోడ్డుపై పేరుకుపోయిన చెత్త

బెల్లంపల్లి టౌన్: బెల్లంపల్లి మున్సిపాలిటీ నిర్లక్ష్యంతో ఏ వార్డుల్లో, ఏ వీధిలో చూసిన రోడ్లపై చెత్త పేరుకుపోయి కనబడుతుంది. మురికి కాల్వల్లో సైతం చెత్త నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్న పట్టించుకున్న వారేలేరని ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని మహ్మద్‌కాసీం బస్తీం, టేకుల బస్తీ, బూడిదిగడ్డ బస్తీ, నెంబర్ టూఇంక్లైన్, స్టేషన్ రోడ్ కాలనీ, కన్నాల బస్తీ, రడగంబాల బస్తీ, కాల్‌టెక్స్ ఏరియా, గంగారాం నగర్ కాలనీల్లో ఎటుచూసిన రోడ్లపై చెత్త పేరుకుపోయి ఉంది. ఈ విషయమై సంబంధిత మున్సిపల్ అధికారులకు, కౌన్సిలర్లకు చెప్పిన పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నప్పటికీ మున్సిపాలిటీ అధికారులు ప్రజాప్రతినిధులు పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహించడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీగా ప్రకటించినప్పటికీ బజార్ ప్రాంతంలోని కొన్ని వీధుల్లో వ్యాపారులు సాయంత్రం వేళల్లో రోడ్లపై చెత్తను పడేస్తున్నారు. అంతేకాకుండా చాలా కాలనీల్లో పారిశుధ్య సిబ్బంది మురికి కాల్వల్లో పేరుకపోయిన చెత్తను తొలగించ కపోవడంతో దుర్గంధం వెదజల్లుతుందని, దీంతో దోమలు పెరిగిపోయి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్‌లు వెంటనే స్పందించి వివిధ కాలనీల్లో రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించేలా చూడాలని, మురికి కాలువలను శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పెన్షన్‌ను పునరుద్ధరించాలంటూ ధర్నా



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి టౌన్: మండలంలో ఈనెలకు సంబంధించిన 500మంది నిరుపేదల పెన్షన్‌లను రద్దు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం బెల్లంపల్లి జడ్పీటీసీ కారుకూరి రాంచందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ధర్నా చేపట్టారు. ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రధాన గేట్ వద్ద రెండు గంటలపాటు బైఠాయించి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రాంచందర్ మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే చిన్నయ్య, ఎంపీపీ సుబాష్ రావుల నిర్లక్ష్యంతోనే జిల్లాలో ఎక్కడ లేనివిధంగా బెల్లం పల్లి మండలానికి చెందిన 500మంది పేదల పెన్షన్ రద్దు చేశారని ఆయన ఆరోపించారు. ఈ పెన్షన్‌ల రద్దు కు ఎమ్మెల్యే, ఎంపీపీలు బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక మంది పేదలు వితంతువులు, వికలాంగులు పెన్షన్‌రాక ఒక్కపూట కూడా తిండి దొరక ని పరిస్థితిలో ఉంటున్నారని ఆయన తెలిపారు. పెన్షన్‌ల రద్దు విషయంలో వెంటనే ఎమ్మెల్యే జోక్యం చేసుకోని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖలతో చర్చించి పెన్షన్ పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.

పెన్షన్‌ల రద్దు విషయమై ప్రశ్నించగా ఎంపీపీ సుబాష్‌రావు తన అనుచరులతో విమర్శలు చేయించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ఎంపీపీ, ఎమ్మెల్యేలు వెంటనే స్పందించి పె న్షన్‌ను పునరుద్ధరించకుంటే ఎంపీడీఓ కార్యాలయంలో పరిపాలన స్తంభింపజేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ ధర్నాకు సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పోశం, మండల సీపీఐ కార్యదర్శి బొం తల లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా నాయకుడు బొలిశెట్టి శంకర్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి మురళి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమురయ్య, బాలకృష్ణ, సత్యనారాయణ, భీమయ్య, స్వామి, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ప్రభుత్వాసుపత్రి



పగుళ్లు తేలిన ఆసుపత్రి స్లాబ్

కాసిపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకుంది. స్లాబ్ నుంచి పెచ్చులు ఊడిప డుతుండటంతో ఆసుపత్రికి వచ్చే రోగులు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరిచేతులు పెట్టుకొని వైద్యం చేయించుకుంటున్నారు. 40ఏళ్ల క్రితం కట్టిన ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కరువై ఆసుపత్రికి వచ్చే రోగులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా పగుళ్ల తేలిన ఆసుపత్రికి గడిచిన నెలలో సున్నాలు వేయించి కొత్తగా మెరిపించారు. అయినా ఆసుపత్రికి వస్తున్న రోగులపై పెచ్చులు ఊడి తలలపై పడుతున్నాయి. దీంతో ప్రమాదాల బారిన పడుతున్న సంఘటనలు కూడా ఉన్నాయి. సంబంధిత అధికారులు స్పందించి వైద్య భవనం మంజూరు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థిని మృతికి కారణమైన వారికి కఠినంగా శిక్షించాలి

కాసిపేట: చెన్నూర్ సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అఖిల జ్వరంతో మృతి చెందింది. ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతోనే మృతిచెందిందని తెలంగాణ మాల మహానాడు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మాను సుధాకర్ ఆరోపించారు. విద్యార్ధి మృతికి కారణమైన వార్డెన్, సంబంధిత ఉపాధ్యాయులను సస్పెండ్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు. లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

'కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ సమస్యలు పరిష్కరించాలి'

బెల్లంపల్లి టౌన్: రాష్ట్రంలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో పనుచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అహ్మద్ తెలిపారు. సోమవారం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జరిగిన మంచిర్యాల, కుమ్రంభీం జిల్లాల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా మాట్లాడారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగుల పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం ఉద్యోగులు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు వర్మ, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, రవి, పవన్‌కుమార్, విజయ్, సాయిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు చెక్కు అందజేత

బెల్లంపల్లి టౌన్: అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణంలోని హనుమాన్ బస్తీకి చెందిన కోమలిరెడ్డి, మండలంలోని కన్నాల గ్రామానికి చెందిన చంద్ర మౌళిలకు సోమవారం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య స్థానిక క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఒక్కొక్కరికి రూ. 60వేల చొప్పున నిధులు మంజూరు చేయడంతో వారికి చెక్కులు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుబాష్‌రావు, టీఆర్ఎస్ నాయకులు భీమాగౌడ్, నారాగౌడ్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రజా సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

● మంచిర్యాల కలెక్టర్ ఆర్వీ కర్ణన్




సమస్యలు తెలియజేయడానికి వచ్చిన ప్రజలు, నిరసన తెలుపుతున్న ధర్మరావుపేట గ్రామస్థులు

మంచిర్యాల క్రైం : జిల్లాలోని ఆయా మండలాల నుంచి గ్రీవెన్స్‌కు వచ్చే దరఖాస్తులను పరిశీలించి ప్రజా సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని మంచిర్యాల కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణికి హాజరై ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. సంబంధిత శాఖలు తప్పనిసరిగా ధరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ కోఆర్డినేటర్ అత్తి సరోజతో కలిసి మహిళలకు సంబంధించిన టోల్‌ఫ్రీ నెంబర్ 181 గల గోడ ప్రతులను ఆవిష్కరించారు. బెల్లంపల్లి మండలం తాళ్లగురిజాలకు చెందిన సుజాత 2015-17 మధ్య కాలంలో ఎంపీహెచ్‌ఏ కోర్సు పూర్తి చేశానని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో శిక్షణకు అనుమతించాలని వినతి పత్రం అందజేశారు. లక్షెట్టిపేట మండలం వెంకట్రావ్ పేట గ్రామానికి చెందిన అల్లం రజిత పుట్టుకతో అంగ వైకల్యం కలిగి ఉన్నందున పింఛన్ ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు. నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన మన్నెవారు కులస్థులు 14 కుటుంబాలు 12 సంవత్సరాలుగా భూమి సాగు చేసుకుంటున్నామని పట్టా ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు. లక్షెట్టిపేట మండలం రంగంపేట గ్రామానికి చెందిన తోకల పోషం తన తండ్రి భూమి విరాసత్ కోసం ఏడు సంవత్సరాల నుంచి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని, పట్టా ఇప్పించాలని జిల్లా కలెక్టర్‌కు ఆర్జీ సమర్పించాడు. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామ శివారులోని సర్వే నంబర్ 303లో పత్తి పంటను ధ్వంసం చేశారని, సంబంధికులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గుడిపేట గ్రామానికి చెందిన నూతి వెంకటాచారి వినతి పత్రం అందజేశారు.

మంచిర్యాల జిల్లాలో బీసీ భవనం కోసం స్థలం కేటాయించాలని, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యధర్శి వడాల సత్యనారాయణ, నాయకులు గుమ్మల శ్రీనివాస్, గడ్డం సతీష్‌యాదవ్, బైర మల్లేష్, శశిధర్, శ్రీనివాస్, పున్నం, అంజి, గట్టయ్య, వాసు పాల్గొన్నారు.

● ఇన్‌చార్జి హెచ్‌ఎం సస్పెన్షన్ ఎత్తివేయాలి..

- ధర్మారావుపేట గ్రామస్థులు

కాసిపేట మండలం ధర్మారావుపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్ఎంగా విధులు నిర్వర్తించిన రాజయ్య సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని గ్రామస్థులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీహెచ్ శంకర్, కమలాకర్, లింగయ్య, తదితరులు ఉన్నారు.

● ఐకేపీ శ్రీనిధి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని..

జిల్లాలోని 18 మండలాల్లో పని చేస్తున్న తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూళన సంస్థ మండలి సమాఖ్య శ్రీనిధి రిసోర్స్ పర్సన్స్‌లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరంనర కాలంగా వేతనాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా ఉందని, ప్రతీ నెల ఇన్సెంటీవ్ వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో కళ్యాణి, సుజాత, వరలక్ష్మి ఉన్నారు.

● క్యాతన్‌పల్లి ఆర్‌వోబీ పనులు పూర్తి చేయాలని..

మందమర్రి మండలం క్యాతన్‌పల్లి రైల్వే బ్రిడ్జి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు మంజూరు చేసినప్పటికి పనులు పూర్తి కాకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదని పేర్కొన్నారు.

ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని బీజేపీ పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న బీజేపీ నాయకులు

రామకృష్ణాపూర్: మందమర్రి మండలం క్యాతన్‌పల్లి రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తు సోమవారం బీజేపీ అధ్వర్యంలో రామకృష్ణాపూర్ నుంచి మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వం, స్థానిక ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగానే ఫ్లైఓవర్ నిర్మాణంలో జాప్యం జరుగుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆరుముల్ల పోశం అన్నారు. బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజురైనప్పటికీ అధికారులు పనులు మొదలు పెట్టకపోవడానికి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ కారణమని మండిపడ్డారు. రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని ధ్వజమెత్తారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సెంటిమెంట్‌తో గెలిచిన టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదన్నారు. చెన్నూర్ ఎమ్మెల్యే ప్రజలకు చేసిందేమి లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బంగారు వేణుగోపాల్, మండల పార్టీ నాయకులు కాంపెల్లి పూర్ణచందర్ రావు, పట్టణ పార్టీ నాయకులు కోల శ్రీనివాసు, బీజేవైఎం జిల్లా నాయకులు ఆర్నే సతీష్, స్థానిక నాయకులు అనుమండ్ల శ్రీధర్ రెడ్డి, బత్తుల నరేష్, కిషోరాం కుమార్, సీనియర్ నాయకులు కుమ్మరి మల్లయ్య, నాయకులు కాకోళ్ల బాలజీ, వెంకటేష్ పాల్గొన్నారు

'ప్రజాప్రతినిధులు రాజీనామా చేయాలి'

మంచిర్యాల రూరల్ : భూకబ్జాలకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధులు రాజీనామా చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనగందుల కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం హాజీపూర్ మండలంలోని ముల్కల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ భూమి కబ్జాపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని రెవెన్యూ అధికారులు స్పందించి దోషులు ఎవరో తెల్చాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు ఇష్టారీతిన భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. భూ కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునే వరకు బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి తిరుపతి, నాయకులు కృష్ణమూర్తి, రవిందర్, శ్రావణ్, చంద్రయ్య, సునీల్, నరేష్, తిరుపతి, బాలు పాల్గొన్నారు.

తప్పని తిప్పలు



వంతెన వద్ద బురదలో కూరుకుపోయిన లారీ

జన్నారం: మండలంలోని మహ్మదబాద్ వాగువద్ద ఇటీవల వంతెన నిర్మించారు. అయినా వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. వంతెన పూర్తయి రోడ్డు అనుసందానంలో నాసిరకంగా రోడ్డు వేయడంతో వాహనాలు బురదలో కూరుకుపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అధికారులు స్పందించి వంతెన రోడ్డు పూర్తిస్థాయిలో పటిష్టపరచాలని ప్రజలు కోరుతున్నారు.

'అన్యాక్రాంత భూములపై న్యాయ విచారణ చేపట్టాలి'



సమావేశంలో మాట్లాడుతున్న లాల్‌కుమార్

మంచిర్యాల రూరల్: మంచిర్యాల జిల్లాలోని అన్యాక్రాంతమైన భూములపై సమగ్ర న్యాయవిచారణ చేపట్టి భూ కబ్జాదారులను ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ డివిజన్ కార్యధర్శి లాల్‌కుమార్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ భూములు, చెరువు శిఖం, సీలింగ్, ఇనాంభూములు, జంగు సిఫాయి తదితర భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కై పేదలకు చెందాల్సిన భూములను కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. బలవంతపు భూకబ్జాలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అందిన కాడికి దండుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల పక్షాన పోరాడే పార్టీలు, ప్రజా స్వామిక వాదులు, స్వచ్ఛంద సంస్థలు అనేక సార్లు ప్రభుత్వం, పాలకుల దృష్టికి తీసుకెళ్లి అనేక ఆందోళన చేసినప్పటికీ కబ్జాలు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డీ సంపత్‌కుమార్, టీ. శ్రీనివాస్, బ్రహ్మానందం, డివిజన్ నాయకులు జే దేవరాజ్, మంగ, పీవైఎల్ జిల్లా కార్యధర్శి సాజిత్, చరణ్, ప్రవీణ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

రామకృష్ణాపూర్: సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నేపథ్యంలో బాగంగా సోమవారం మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఆర్కే-1ఏ, ఆర్కేఓసీపీ, ఏరియా ఆసుపత్రిలను ఎస్‌ఓటూజీఎం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 5న జరగనున్న ఎన్నికలలో మందమర్రి ఏరియాలో 6300 మంది కార్మికులు పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఆయన వెంట డీజీఎం పర్సనల్ గోవింద రాజు, ఆర్కేఓసీపీ మేనేజర్ వెంకటేశ్వర్లు, డీవైపీఎం జగదీశ్వర్, ఓపీపీ పీఓ సత్యబోస్ పాల్గొన్నారు.

అందరి దృష్టి బెల్లంపల్లి రీజియన్‌పైనే..

● సింగరేణిలోనే అత్యధికంగా 20,494 మంది కార్మికులు ఇక్కడే ● ఒక్క శ్రీరాంపూర్‌లోనే 12,036 మంది

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల) :

సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో అందరి దృష్టి అత్యధిక కార్మికులున్న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రీజియన్ పైనే కేంద్రీకరించబడింది. ఇందులో 1500 మంది కార్మికులు కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోనికి వస్తారు. సింగరేణిలో మొత్తం 55,701 మంది కార్మికులు ఉండగా అందులో 20,494 మంది మంచిర్యాల జిల్లాలోనే ఉన్నారు. జిల్లాలోని బెల్లంపల్లిలో 1897 మంది, మందమర్రిలో 6561 మంది, శ్రీరాంపూర్‌లో 12036 మంది ఉన్నారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం మూడు ఏరియాల్లో 17,359 మంది కార్మికులు ఉన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 6961 మంది, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో 10,729 మంది ఉన్నారు. ఇందులో కొత్తగూడెంలో 3,863 మంది, కొత్తగూడెం హైదరాబాద్ కార్పొరేట్‌లో 2606 మంది, మణుగూరులో 3017 మంది, ఇల్లందులో 1243 మంది పని చేస్తున్నారు. మొత్తానికి బెల్లంపల్లి రీజియన్‌లో విజయం సాధించి మరో ఒకటి, రెండు ఏరియాలు గెలుచుకుంటే సునాయాసంగా గుర్తింపు సంఘంగా విజయం సాధించవచ్చని యూనియన్ సంఘాల ఆలోచనగా ఉంది. దీంతో ప్రతి ఒక్కరూ బెల్లంపల్లి రీజియన్‌పైనే దృష్టి కేంద్రీకరించారు.

● నేతలంతా బెల్లంపల్లి రీజియన్‌లోనే..

సింగరేణి కార్మిక సంఘాల నేతలంతా బెల్లంపల్లి రీజియన్‌లోనే తిరుగుతున్నారు. శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రిలలోనే తమ దృష్టి కేంద్రీకరిస్తున్నారు. ఉదయం మొదలు సెకండ్ షిఫ్టులో కూడా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇప్పటికే ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్‌లు ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టాయి. టీఆర్‌ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ నాయకులు సైతం గనుల్లో తిరుగుతున్నారు.

సమన్వయ కమిటీలనువేసే పనిలో నిమగ్నమయ్యారు. యూనియన్ అధ్యక్షుడు మొదలు ప్రతీ ఒక్కరు ఇదే పని చేస్తున్నారు. బెల్లంపల్లి రీజియన్ సింగరేణికి గుండెకాయ లాంటిది. సంస్థకు వచ్చిన లాభాలలో రూ. 550 కోట్లకు పైగా సాధించి పెట్టింది బెల్లంపల్లి ఏరియానే. ఇలాంటి ఏరియాల్లో కార్మికులలో చైతన్యం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఉద్యమాలకు, పోరాటాలకు, త్యాగాలకు బెల్లంపల్లి రీజియన్ ఒక సింబాలిక్‌గా పేర్కొనవచ్చు. ఇలాంటి బెల్లంపల్లి రీజియన్‌పై అన్ని యూనియన్‌లు, రాజకీయ పార్టీలు తమ దృష్టిని కేంద్రీకరించాయి. టీఆర్‌ఎస్, కాం గ్రెస్, టీడీపీ, సీపీఐ, బీజేపీ పార్టీల నాయకులు పర్యటించనున్నారు. ప్రతి ఒక్కరూ రాజకీయంగా 2019 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రచారంలో బాగస్వాములు అవుతున్నారు.

తెరపైకి ఏడు రోజుల పని దినాలు

● నల్ల బ్యాడ్జీలతో హెచ్‌ఎంఎస్ నిరసన



శ్రీరాంపూర్‌లో నల్లబ్యాడ్జీలు ధరిస్తున్న నాయకులు

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: బొగ్గు సంస్థలలో ఏడు రోజుల పని దినాలను కేంద్ర ప్రభుత్వం మరోసారి తెరపైకి తీసుకువచ్చింది. దశాబ్దం క్రితం కూడా ఈ ప్రయత్నం జరిగింది. ఎంఓయూ నుంచి తొలగిస్తేనే సంతకాలు చేస్తామని జాతీయ కార్మిక సంఘాలు హెచ్చరించాయి. సోమవారం ఏడు రోజుల పని దినాల ప్రతిపాదనకు వ్యతిరేకంగా హెచ్‌ఎంఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు.

శ్రీరాంపూర్: బొగ్గు పరిశ్రమల్లో 7రోజుల పని దినాన్ని అమలు చేస్తామని వేజ్‌బోర్డులో యాజమాన్యాలు ప్రకటించడాన్ని నిరసిస్తూ సోమవారం శ్రీరాంపూర్‌లోని గనుల వద్ద హెచ్‌ఎంఎస్ ఆధ్వర్యంలో కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. 7రోజుల పని విధానం అమలు చేస్తే కార్మికులకు ప్లేడేలు వర్తించవని పేర్కొన్నారు. ఆర్కె-7, ఆర్కెన్యూటెక్, ఆర్కె-8గనిలో హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్, గోళ్ళ సత్యనారాయణ, కరీముల్లా, తిరుపతిగౌడ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఓసీపీ, ఎస్సార్పీ-1,3, ఆర్కె-5గనుల్లో హెచ్‌ఎంఎస్ నాయకులు వినయ్, కాల్వ శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, సంపత్, పొగాకు రమేష్, హన్మంతరావు, చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి కార్మికులు విధులకు హాజరయ్యారు.

జైపూర్ : సింగరేణి కార్మికుల పదో వేతన ఒప్పందంకు సంబంధించి జేబీసీసీఐ సమావేశంలో సింగరేణిలో ఏడు పని దినాలను ప్రవేశపెట్టేందుకు కోలిండియా కుట్ర చేస్తోందని హెచ్‌ఎంఎస్ ఐకే గ్రూప్ కార్యదర్శి తిప్పారపు సారయ్య ఆరోపించారు. సోమవారం ఇందారం 1ఏ గని ఆవరణలో హెచ్‌ఎంఎస్ నాయకులతో కలిసి కోలిండియా కుట్రను వ్యతిరేకిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ నాయకులు ఐకే1ఏ పిట్ కార్యదర్శి మీస కొమురయ్య నాయకులు కుమ్మరి భూమయ్య, కంబాల నర్సయ్య, చుంచు అశోక్, విజయబాబు, హనుమాండ్ల సతీష్, తొంగల మల్లేశ్, జగ్గయ్య, నారాయణ, శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేటి నుంచి డ్రాఫ్ట్, కోర్, జేబీసీసీఐ సమావేశాలు

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల) :

బొగ్గు గని కార్మికుల పదవ వేతన ఒప్పందంపై జేబీసీసీఐ డ్రాఫ్ట్ కమిటి, కోర్ కమిటి సమావేశాలు 29, 30 తేదీల్లో రాంచీలో జరగనున్నాయి. అలాగే పూర్తి స్థాయి జేబీసీసీఐ (వేతన కమిటి) సమావేశం ఈ నెల 31న కోల్‌కతాలో జరగనుంది. కోల్ ఇండియా సీఎండీ సుతీర్థ బట్టాచార్య ఇదే రోజు పదవి విరమణ గావించనున్నారు. మధ్యాహ్నంలోపు ఒప్పందమా లేక వాయిదానా అనేది తేలనుంది. బేసిక్ వీడీఏ, ఎఫ్‌డీఏ, అటెండెన్స్ బోనస్‌పై 20 శాతం వేతనం పెంపుతో పాటు నాలుగు శాతం కోల్‌ఫిల్ట్ అలవెన్సులను యథాతథంగా ఉంచుతూ ఎంఓయూ చేసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వం కోల్ ఇండియా అటెండెన్స్ బోనస్‌పై ఏడు రోజుల పని దినాలు లాంటి నిబంధనలను తెరపైకి తెచ్చిన నేపథ్యంలో జరుగుతున్న ఈ సమావేశాలు కీలకంగా మారాయి.

రేపు ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్న వేణుగోపాలచారి

శ్రీరాంపూర్: సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా యూనియన్ జనరల్‌బాడీ సమావేశానికి, ఎన్నికల ప్రచార కార్యక్రమానికి యూనియన్ గౌరవ అధ్యక్షుడు, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎస్.వేణుగోపాలచారి రానున్నారని హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన యూనియన్ కార్యాలయంలో మాట్లాడుతూ ఎన్నికల్లో యూనియన్ అనుసరించాల్సిన వ్యూహం, ప్రచార సరళి తదితర అంశాలపై చర్చించేందుకు వేణుగోపాలచారి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్‌లోని సీఈఆర్ క్లబ్‌లో హెచ్‌ఎంఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలతో ముఖాముఖి చర్చలో వేణుగోపాలచారి పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి హెచ్‌ఎంఎస్ రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

తాడిచెర్ల ఓసీ గనులను ప్రైవేటీకరించే యత్నాలు

● ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య

శ్రీరాంపూర్: సింగరేణి పరిధిలో నిర్వహించాల్సిన తాడిచెర్ల ఓపెన్‌కాస్టు గనులను మళ్ళీ ప్రైవేట్ కంపెనీలకు ధారాదత్తం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, టీబీజీకేఎస్ యత్నిస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్‌లోని ఎస్సార్పీ-3గని గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. తాడిచెర్ల-1,2గనులను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నాలు చేయగా గతంలో తాము అడ్డుకున్నామని పేర్కొన్నారు. తాడిచెర్ల-1ఓసీపీని ఎంఎన్ఆర్ అనే ప్రైవేట్ కంపెనీకి ధారాదత్తం చేశారని, దీన్ని వ్యతిరేకిస్తూ అన్ని రాజకీయ పార్టీలను, కార్మిక సంఘాల జేఏసీని కలుపుకుని గోలేటి నుంచి కొత్తగూడెం వరకు బస్సు యాత్రలు, సెక్రెటేరియట్ ఎదుట ధర్నా చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిలుపుదల చేశామన్నారు. సింగరేణిలో తమ యూనియన్ కాకుండా ఇతర యూనియన్లు గెలిస్తే తాడిచెర్ల ఓసీపీలతో పాటు అన్‌శెట్టిపల్లి, పునుకుడుచల్క, పెనుగడప ఓసీపీలను కూడా ప్రైవేటీకరిస్తారని పేర్కొన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ కార్యదర్శి బాజీసైదా, వీరమల్లు, కలవేన శ్యాం, వేణుమాధవ్, మురళీ చౌదరి, సారేందర్, చక్రపాణి, సమ్మయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న సీతారామయ్య

భూపాలపల్లిలో స్వచ్ఛ్ పక్వాడ

భూపాలపల్లిటౌన్: భూపాలపల్లి ఏరియాలోని పలు గనులు, డిపార్ట్‌మెంట్లలో స్వచ్ఛ్ భారత్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జీఎం కొండయ్య హాజరై ముందుగా కార్మికులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. భారత దేశం ప్రపంచానికి యోగా, ఆయుర్వేదాన్ని పరిచయం చేసిందన్నారు. అలాంటిది స్వచ్ఛతతో కూడా దేశం ప్రపంచానికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. గుట్కాలు, పాన్లు, సిగరేట్లు, మద్యం సేవించే ప్రక్రియకు పూర్తిగా స్వస్తి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం పద్మనాభరెడ్డి, అధికార ప్రతినిధి రాజేంద్ర కుమార్, గని మేనేజర్ రవీంద్రనాథ్ ఠాగూర్, ఎస్ఈ సివిల్ శివరావు, సీనియర్ పీవోలు తిరుపతి, సంక్షేమ అధికారి మదార్‌సాహెబ్ పాల్గొన్నారు.

'కార్మికుడి ఆత్మగౌరవం కాపాడేది హెచ్‌ఎంఎస్ మాత్రమే'

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి కార్మికుడి ఆత్మగౌరవాన్ని కాపాడేది హెచ్‌ఎంఎస్ మాత్రమేనని యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం 7 ఎల్ఈపీలో జరిగిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. టీబీజీకేఎస్ కార్మికుల ఆత్మగౌరవాన్ని యాజమాన్యానికి తాకట్టు పెట్టిందన్నారు. అధికారులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నా పట్టించుకోలేదన్నారు. జేబీసీసీఐ లో చేసిన ఒప్పందాలను అమలుకాకుండా టీబీజీకేఎస్ అడ్డుకున్నట్టు రియాజ్ ఆరోపించారు. యూనియన్‌లో చేరిన30 మంది ని కండువాలు కప్పి ఆహ్వానించారు. గేట్ మీటి ంగ్‌లో దశరథంగౌడ్, వీరస్వామి, ప్రతాప్‌రా వు, తిరుపతి, మొగిలి, పెరుమయ్య పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

శ్రీరాంపూర్: జేఎంఈటీలు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని శ్రీరాంపూర్ ఇన్‌చార్జి జీఎం సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్‌లోని ఎంవీటీసీలో కొత్తగా చేరిన జేఎంఈటీల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డీవైజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, ఎంవీటీసీ మేనేజర్ విజయభాస్కర్, రక్షణాధికారి గుప్త, ఏజీ ఎంలు ఫణి, రాంబాబు పాల్గొన్నారు.

'సంస్థను కుదిస్తున్న సంఘాలను తరిమికొట్టాలి'

శ్రీరాంపూర్: సింగరేణి కాలరీస్‌లో లక్షా 16వేల మంది కార్మికులను 55వేలకు కుదించి యాంత్రీకరణతో గనులను తగ్గించిన కార్మిక సంఘాల నాయకులను గనుల వద్దకు రాకుండా తరిమికొట్టాలని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం(జీఎల్‌బీకేఎస్)రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విప్లవ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వారసత్వ ఉద్యోగాలు, ఎడ్లబండల కార్మికుల పర్మినెంట్, కార్మికులకు మౌలిక వసతులు వంటి ఎన్నో హక్కులను సాధించుకున్నారని పేర్కొన్నారు. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాన్ని పోగొట్టిన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ లాంటి సంఘాలే మళ్ళీ సాధిస్తామంటూ ఓట్ల కోసం వస్తున్నారని పేర్కొన్నారు. వారసత్వ ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్, టీబీజీకేఎస్ నాయకులు ఆ హక్కును కార్మికులు రాకుండా చేశారని పేర్కొన్నారు. సమావేశంలో జీఎల్‌బీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల రాములు, తిరుపతిరెడ్డి, కొప్పుల లచ్చన్న, రాజయ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు కొండపర్తి శంకర్, శ్రీనివాస్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు

'కార్మికుల పొట్టకొడుతున్న యాజమాన్యం'

శ్రీరాంపూర్: సింగరేణి యాజమాన్యం 2016-17 సంవత్సరానికి వాస్తవ లాభాలు ప్రకటించకుండా కార్మికుల పొట్ట కొడుతున్నదని ఏఐటీయూసీ రాష్ట్ర అదనపు జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్‌లోని ఆర్కెన్యూటెక్ గని గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. ప్రభుత్వ అనుకూలంగా ఉన్న టీబీజీకేఎస్ వల్లనే వాస్తవ లాభాలు ప్రకటించలేదన్నారు. కంపెనీ సొమ్మును విచ్చల విడిగా ఖర్చు చేస్తూ ప్రభుత్వ పథకాలకు వెచ్చిస్తున్నారని పేర్కొన్నారు. కంపెనీ మనుగడ సాధించాలన్నా, కార్మికులకు మెరుగైన హక్కులు తెచ్చుకోవాలన్నా యూనియన్ ఎన్నికల్లో తమ యూనియన్‌ను ఆదరిస్తేనే కార్మికులు ప్రయోజనాలు పొందుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య, కొట్టె కిషన్‌రావు, ల్యాగల శ్రీనివాస్, భీమరాజు, మేకల దాసు, కృష్ణమూర్తి, చిట్యాల పోశం, దేవెందర్, వెంకటేశం, సమ్మిరెడ్డి పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న కేజీబీవీ ఉద్యోగులు

మా సమస్యలు పరిష్కరించండి

● కస్తూర్బా గాంధీ విద్యాలయ ఉద్యోగుల డిమాండ్

మంచిర్యాల రూరల్: తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ(కేజీబీవీ) ఉద్యోగులు, ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాకేంద్రంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు. అంతకుముందు ఐబీ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ తీసి, కలెక్టర్ కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్న మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదో పీఆర్సీ ఆధారంగా ప్రత్యేక అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతనాలు పెంచాలన్నారు. ఉచిత వైద్యం కోసం హెల్త్‌కార్డులు అందించాలని, వేసవి సెలవుల వేతనాలు చెల్లించాలని, ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యక్షులు రవికుమార్, కోశాధికారి రాజవేణు, నాయకులు దామోధర్‌రావు, శ్రీనివాస్, చంద్రమౌళి, కేజీబీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుమన, పీఓడ బ్ల్యూ బాధ్యురాలు మంగ, సీపీఎస్‌ఈఏటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం నాయకుల సంఘీభావం..

కస్తూర్బా ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు బీసీ సంక్షేమ సంఘం నాయకులు సంఘీబావం తెలిపారు. ప్రభుత్వం తక్షణమే కేజీబీవీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యానారాయణ, జిల్లా అధికార ప్రతినిధి సతీష్‌యాదవ్, నాయకులు నల్ల నాగేంద్రప్రసాద్, మల్లేశ్, శ్రీనివాస్, పున్నం, గట్టయ్య, వాసు, అంజి, తదితరులు ఉన్నారు. టీడీపీ జిల్లా కోశాధికారి గోపతి మల్లేశ్ సైతం ఉద్యోగుల ఆందోళనకు మద్దతు తెలిపారు.

చెన్నూర్‌లో అర్ధరాత్రి హైడ్రామా

● టీఆర్ఎస్‌లో ఇరువర్గాల బాహాబాహీ

చెన్నూర్: చెన్నూర్‌లో అర్ధరాత్రి హైడ్రామా చోటుచేసుకున్నది. పట్టణంలోని కుమ్మరికుంట శిఖం భూమిలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న భవనాల నిర్మాణం, టీఆర్ఎస్‌లో రెండు వర్గాల నడమ ఘర్షణకు దారితీసింది. పట్టణంలోని సర్వే నెంబర్ 971లో కుమ్మరికుంట 16.24ఎకరాల్లో విస్తరించి ఉంది. శిఖం భూములు అన్యాక్రాంతం కాగా, నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాల వెనుక అధికారపార్టీ నాయకులు ఉన్నారనే విమర్శలున్నాయి. ఆక్రమణదారుల నుంచి పెద్దమొత్తంలో దండుకుంటూ నిర్మాణానికి అనుమతులు ఇప్పిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు తాజా ఘటన ఉదాహరణగా నిలిచింది. శిఖం భూమిలో వెన్నపురెడ్డి వెంకటలక్ష్మి, బాల్నె రమాదేవి ఇద్దరూ భవన నిర్మాణాలు ప్రారంభించారు. అర్ధరాత్రి పనులు జరుగుతుండగా, జడ్పీ వైస్‌చైర్మన్ మూలరాజిరెడ్డి వర్గీయులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ సాధనబోయిన క్రిష్ణ వర్గం అడ్డుతగలడంతో ఇరువర్గాలు బాహాబాహీకి దిగినట్లు తెలిసింది. గతంలో రూ. 6 లక్షలు చెల్లిస్తేనే గ్రామ పంచాయతీ నుంచి అనుమతులు వచ్చాయనీ, తీరా ఇప్పుడు పనులను ఎలా అడ్డుకుంటారని నిర్మాణదారులు వెంకటలక్ష్మి, రమాదేవి నిలదీశారు. గతంలో జడ్పీ వైస్‌చైర్మన్ మూల రాజిరెడ్డి, సర్పంచ్ క్రిష్ణ కలిసికట్టుగా లక్షలాది రూపాయలు దిగమింగి, అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారనీ, తీరా ఇప్పుడు వర్గపోరుతో తమ నిర్మాణాలను అడ్డుకుంటున్నారని వాపోయారు.

● కూలగొడుతాం.. చెన్నూర్ తహసీల్దార్ దిలీప్

అక్రమంగా నిర్మిస్తున్న ఇళ్లను కూలగొడుతాం. ఇప్పటికే నోటీస్ ఇచ్చాం. ఎలాంటి స్పందన లేదు. కూల్చివేతకు ఉన్నతాధికారుల నుంచి అనుమతి కూడా తీసుకున్నాం. శిఖంలోగానీ, బఫర్ జోన్‌లోగానీ ఎలాంటి అక్రమ కట్టడాలకు తావులేదు.

నెపం భగీరథ.. తాగునీటి వ్యథ!



మంచిర్యాల టౌన్: మంచిర్యాల పట్టణంలో తాగునీటి కష్టాలు తీవ్రమయ్యాయి. 20 రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు అల్లాడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బోరునీటిని ఆశ్రయిస్తూ రోగాలపాలవుతున్నారు. ఈ క్రమంలో మహిళలు ఆందోళనకు దిగుతున్నా ఇటు అధికారులుగానీ, అటు పాలకవర్గంగానీ పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తున్నది.

● నిలిచిన నీటి సరఫరా..

మంచిర్యాల మున్సిపాలిటీకి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ముల్కల్ల పంప్‌హౌజ్‌ద్వారా గోదావరి నీరు సరఫరా అయ్యేది. ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పనుల్లో భాగంగా జరుగుతున్న తవ్వకాల వల్ల ముల్కల్ల శివారులో 20 రోజుల క్రితం ప్రధాన పైపులైన్ దెబ్బతిన్నది. ఎలాగూ మిషన్‌భగీరథ పూర్తయితే 24 గంటలు నిరంతరాయంగా తాగునీరు ఇస్తామని చెబుతున్న అధికారులు మరమ్మతుల విషయాన్ని మరిచిపోయారు. దీంతో తాగునీటి సరఫరా లేక పట్టణవాసులు అల్లాడుతున్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ నగర్, కాలేజ్‌రోడ్, రాంనగర్, రెడ్డి కాలనీ, గౌతమీనగర్, పాత మంచిర్యాల ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో ఆయా చోట్ల మహిళలు ఆందోళనకు దిగుతూ, అధికారులు, పాలకవర్గంతీరును ఎండగడుతున్నారు.

● మున్సిపాలిటీ చరిత్రలోనే మొదటిసారి..

ఇలా 20రోజుల పాటు తాగునీటి సరఫరా నిలిచిపోవడం మున్సిపాలిటీ చరిత్రలోనే తొలిసారి. అయినప్పటికీ పాలవర్గంగానీ, అధికారయంత్రాంగం గానీ పట్టించుకోవడం లేదు. దీనికి తోడు వర్షాభావ పరిస్థితుల కారణంగా పట్టణంలోని గౌతమీనగర్, ఎన్టీఆర్‌నగర్, రెడ్డి కాలనీ, కాలేజ్‌రోడ్ తదితర ప్రాంతాల్లోని బోర్లలో నీరు అడుగంటింది. దీంతో నీటిలో లవణాల సాంద్రత పెరిగి తాగలేని పరిస్థితి ఉంది. ఆయా ప్రాంతాల ప్రజలు దాదాపుగా మున్సిపాలిటీ సరఫరా చేసే నీటిపైనే ఆధారపడేవారు. దాహం తీర్చుకోవడంతోపాటు స్నానాలు, ఇతరత్రా పనులకు వినియోగిస్తారు. ప్రస్తుతం నీటి సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు కౌన్సిలర్లు తమ వార్డుల్లోని ప్రజలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయించినప్పటికీ అవి సరిపోక ఆందోళన బాట పడుతున్నారు. ఎన్టీఆర్‌నగర్ లాంటి ప్రాంతాల్లో నీరులేక పాఠశాలలను మూసివేయాల్సిన దుస్థితి నెలకొన్నది.

● ఆందోళన చేసినా కానరాని ఫలితం..

మంచినీటి కోసం పట్టణ ప్రజలు కొద్ది రోజులుగా వివిధ రకాలుగా ఆందోళనలు చేపడుతున్నా ఫలితం కనిపించడంలేదు. గౌతమీనగర్‌కు చెందిన కొందరు ప్రజలు ఖాళీ బిందెలతో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మంచినీటి సరఫరా చేయాలని కోరుతూ కమిషనర్ చింత శ్రీకాంత్‌కు వినతిపత్రం సైతం అందజేశారు. ఈ నెల 21న ఎన్టీఆర్‌నగర్ మహిళలు ఖాళీ బిందెలతో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. వీరికి బీజేపీ నాయకులు తోడుకావడంతో ఆందోళన తీవ్ర రూపం దాల్చింది. దీంతో పోలీసులు నాయకులను అరెస్టు చేశారు. ఇంత జరిగినప్పటికీ అధికారులుగానీ, పాలక వర్గంగానీ సమస్యపరిష్కారానికి ముందుకురాలేదు.

● బోరు నీటితో రోగాలు..



కామెర శారద, కాలేజ్‌రోడ్

మున్సిపాలిటీ నుంచి మంచి నీరు రాకపోవడంతో 20 రోజులుగా స్థానికంగా ఉన్న బోరు నీటిని తాగుతున్నాం. దీంతో మా కుటుంబమంతా విరేచనాలు, జ్వరాలతో బాధపడుతున్నాం. మినరల్ వాటర్ కొనే పరిస్థితిలేదు. ఇంటిల్లిపాదీ ఆసుపత్రిపాలయ్యాం. పాలకవర్గం, అధికారులు స్పందించి ఇప్పటికైనా మంచినీరు సరఫరా చేయాలి.



● పిల్లలు స్కూలు మానేశారు

అబ్జోజు లలిత, రాంనగర్

20 రోజులుగా మంచినీరు రాకపోవడంతో స్నానాలకు నీళ్లు లేక పిల్లలు స్కూలు మానేశారు. బోర్‌వెల్ లేనందున మేము మున్సిపాలిటీ నీటిపైనే ఆధారపడతాం. మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్‌కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదు. గత ఐదారేండ్లలో తాగునీటి కష్టాలు ఎన్నడూ పడలేదు. రోజు విడిచి రోజు నీటి సరఫరా లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం.

● పాలకులు పట్టించుకోవడంలేదు



వజ్రమ్మ, ఎన్టీఆర్ నగర్

మంచినీరు సరఫరా కాక గొంతెండిపోతున్నా పాలకులు పట్టించుకోవడంలేదు. 20 రోజులుగా పైప్‌లైన్‌కు మరమ్మతులు చేస్తున్నామనే అంటున్నారు. కనీసం తాగేందుకు నీరు ఇవ్వని వాళ్లను ఎక్కడా చూడలేదు. కలెక్టర్ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో ధర్నా చేసినా నీళ్లు వస్తలేవు. ఇంటిల్లిపాదీ మున్సిపాలిటీ ముందు పడుకుంటే గానీ పాలకులకు బుద్ధిరాదేమో!

● పైప్‌లైన్ నిర్మాణంతోనే జాప్యం

మామిడిశెట్టి వసుంధర, మున్సిపల్ చైర్‌పర్సన్



మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నందున నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పైపులైన్లు పగిలాయనడంలో వాస్తవంలేదు. నిర్మాణం పూర్తయితే తాగునీటికి ఇబ్బందులు ఉండవు. అయినప్పటికీ దాదాపు అన్ని ఏరియాలకు రోజు విడిచి రోజు నీటి సరఫరా చేస్తున్నాం. మరో 15 రోజులు ప్రజలు సహనం పాటించాలి.

ప్రభుత్వ భూములను కాపాడండి



కలెక్టరేట్ ఎదుట మాట్లాడుతున్న అఖిలపక్షం నేతలు

మంచిర్యాల క్రైం: ఆక్రమణదారుల చెరలోంచి ప్రభుత్వ భూములను విడిపించాలనీ, తాజా భూకుంభకోణంలో ఎమ్మెల్యే పాత్రపై విచారణ జరిపించాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జి గడ్డం అరవిందరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి కళవేణ శంకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల మల్లారెడ్డి, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే సొత్కు సంజీవరావు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ బయట విలేకరులతో మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలో రోజురోజుకూ భూ కుంభకోణాలు పెరుగుతున్నాయని విమర్శించారు. మంచిర్యాల పట్టణంలోని 324 సర్వే నంబర్‌లో నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరు మీద 57 ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూరికార్డుల్లో నమోదు చేయడంలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు హస్తం ఉందని నాయయకులు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ భూ కుంభకోణంపై విచారణ జరిపి, బాధ్యుడైన ఎమ్మెల్యేపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక జిలాలో చెరువు శిఖం భూములు, భూదాన్ భూములు, జంగ్ సిపాయి భూములు, ఇనాం భూములు ఆక్రమణలకు గురయ్యాయని ఆరోపించారు. గడిచిన మూడేళ్లలో సుమారు రూ. 200 కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతమయ్యాయనీ, వీటిలో అధికార పార్టీ నాయకుల పాత్ర ఉందనీ, ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీసీపీసీ కార్యదర్శి సూరిబాబు, కాంగ్రెస్ నాయకులు చిట్ల సత్యానారాయణ, శ్రీపతి శ్రీనివాస్, గరిగంటి కొమురయ్య, సుంకరి రమేష్, అంకం నరేష్, నరెడ్ల శ్రీనివాస్, గుమ్ముల నాగరాజు, వర్మిని వెంకటేష్, తిరుపతి గౌడ్, రాజమల్లు, బుద్దార్థి సతీష్, అబ్దుల్ మన్నన్, ఎండీ ముజాహిద్, మేకల దాసు, జోగుల మల్లయ్య, ఎడ్ల మల్లేష్, అమిరిశెట్టి రాజు తదితరులున్నారు.

● పీడీ యాక్ట్ నమోదు చేయాలి

-గడ్డం అరవిందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే

జిల్లాలో భూకబ్జాలకు పాల్పడ్డవారిపై పీడీ యాక్ట్ నమోదుచేయాలి. ఆరోపణలున్న ప్రజాప్రతినిధులను పదవుల నుంచి తొలగించాలి. స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ వైస్‌చైర్మన్, చైర్మన్ భర్త కలిసి భూకబ్జాలకు పాల్పడుతున్నారు. రెవెన్యూ అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి ప్రభుత్వ భూములను ధారాదత్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే తీవ్రస్థాయిలో ఉద్యమిస్తాం. ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తాం.

● ప్రభుత్వ భూములను రక్షించాలి

-కళవేణ శంకర్, సీపీఐ జిల్లా కార్యదర్శి

భూకబ్జాల విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందించడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు చేపట్టాలి. భూముల హద్దులను గుర్తించి ఫెన్సింగ్ వేయాలి. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ భూములను పంచాలి.

● రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి

- ముల్కల్ల మల్లారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు

ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అనుచరులకు ఈ భూకుంభకోణంలో హస్తం ఉంది. కమీషన్లకు కక్కుర్తిపడి రెవెన్యూ అధికారులు ప్రభుత్వభూమిని ఎమ్మెల్యే తండ్రి పేరిట రికార్డుల్లో మార్చినట్లు స్పష్టమవుతున్నది. ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలున్నాయి. రెవెన్యూ అధికారులపై, ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి.

మట్టికింద మహా అన్వేషణ


మట్టి కుండల పెంకులు


రంగు రాళ్లు


ఇసుర్రాయి


ఎముకలను పోలిన వస్తువులు

మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం కర్ణమామిడి సమీపంలోని పాటిగడ్డ ఒకప్పుడు శాతవాహనులకు కీలక స్థావరంగా ఉండేదని తెలుస్తున్నది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ అనుమతితో పురావస్తుశాఖ జూన్6 నుంచి తవ్వకాలు ప్రారంభించగా, ఇప్పటికి వేల ఏళ్ల కిందటి చారిత్రక అవశేషాలు బయటపడుతున్నాయి. మరిన్ని ఆధారాలను వెలికితీసి ప్రపంచానికి తెలియజెప్పే ప్రయత్నాల్లో అధికారులు తలమునకలయ్యారు.

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

» శాతవాహనుల ఆనవాళ్ల కోసం సాగుతున్న తవ్వకాలు
» కర్ణమామిడిలో బయటపడుతున్న చారిత్రక అవశేషాలు
» మరిన్ని ఆధారాల సేకరణలో పురావస్తు అధికారులు
» జిల్లా చరిత్రను మలుపుతిప్పే అవకాశాలు

● శాతవాహనుల తొలిరాజధాని కోటిలింగాల

ప్రస్తుత జగిత్యాలజిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాలలో 1979-84 మధ్య కాలంలో జరిగిన తవ్వకాలలో 100 ఎకరాల్లో విస్తరించిన అతి ప్రాచీన కోట బయటపడింది. ఇక్కడ ఆరు పొరల్లో జరిపిన తవ్వకాల్లో ఇటుక గోడలు, బురుజులు, ముద్రణాయంత్రాలతో పాటు కత్తులు, కటార్లు, పూసలు, ఇతరత్రా వస్తు సామగ్రి బయటపడ్డాయి. తొలిశాతవాహన రాజు శ్రీముఖుడితో పాటు అంతకుముందున్న ఆంధ్రరాజుల నాణేలు కూడా వెలుగుచూశాయి. దీంతో ఇది శాతవాహన రాజుల తొలిరాజధాని అని తేలింది. తవ్వకాలకు ముందు సీమాంధ్ర చరిత్రకారులంతా శాతవాహనుల తొలిరాజధాని ప్రతిష్ఠానపురం(పైఠాన్) అనీ, మలి రాజధాని


తవ్వకాల్లో బయటపడ్డ ఇటుక గోడలు

ధాన్యకటకం(అమరావతి) అని వాదిస్తూ వచ్చారు. చరిత్ర పుస్తకాల్లోనూ అదే రాశారు. ఎక్కడా కోటిలింగాల పేరు ప్రస్తావించలేదు. అయితే 1979-84 మధ్య జరిగిన తవ్వకాల అనంతరం ఇవన్నీ అవాస్తవాలని తేలింది. ఇంకా ప్రస్తుత పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని ధూళికట్ట (ధూళికోట), పెద్దపల్లి సమీపంలోని పెద్దబొంకూర్ గ్రామం అప్పుడే వెలుగుచూశాయి. మెగస్తనీస్ తన ఇండికా గ్రంథంలో ఆంధ్రులకు 30 దుర్గాలు న్నాయని పేర్కొన్నారు. అందులో కోటిలింగాల ఒకటి కాగా, మరొకటి ధూళికట్ట అని భావిసు న్నారు. గోదావరికి ఆవల ఉన్న కోటిలింగాల ఒక రేవు పట్టణం కాగా, నదికి ఈవలి దిక్కు ఉన్న కర్ణమామిడి సైతం శాతవాహనుల కీలక స్థావరంగా వర్ధిల్లిందని పురావస్తు అధికారులు అంచనా వేస్తున్నారు. వారి అంచనా ప్రకారం, ఇక్కడి 40 ఎకరాల్లో పట్టణం, అదీ వర్తకవాణిజ్య కేంద్రంగా ఉండేది. తవ్వకాల ద్వారా దీనిని రుజువుచేయాలని భావిస్తున్నారు.


ప్రస్తుతం తవ్వకాలు జరుగుతున్న ప్రదేశం

● ప్రస్తుతం ముంపు ముంగిట..

ప్రస్తుతం కర్ణమామిడితో పాటు, తవ్వకాలు జరుగుతున్న పాటిగడ్డ ముంపు ముంగిట నిలిచాయి. ఎల్లంపల్లిలోకి పూర్తిస్థాయిలో నీరు చేరితే బ్యాక్‌వాటర్‌లో మునిగిపోతాయి. అందువల్ల వీలైనంత త్వరగా తవ్వకాలు పూర్తిచేసి, మరిన్ని చారిత్రక అవశేషాలను వెలికి తీయాలని పురావస్తుశాఖ అధికారులు పట్టుదలతో ఉన్నారు. 'ప్రస్తుతం మా తవ్వకాల్లో శాతవాహనుల కాలం నాటి మీటరు పొడవు గల ఇటుక గోడ, అలంకరణ సామగ్రి, నూరేరాళ్లు, మట్టి కుండలు, ధాన్యపు గాదెలు, నాణేలు, ఇతర వస్తుసామగ్రి బయటపడ్డాయి..' అని పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. గోదావరి తీరాన కర్ణమామిడి సమీపంలో 40 ఎకరాల విస్తీర్ణంలో రేవు పట్టణం ఉండేదని, ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు ధాన్యం, ఇతర వస్తుసామగ్రి ఎగుమతయ్యేవని భావిస్తున్నారు. 'కర్ణమామిడి సమీపంలో పెద్ద బావి ఉండేది.. అందులో ఏనుగులు, గుర్రాలు, పశువులు నీళ్లు తాగేవట. మా తాత ముత్తాతలు చెబుతుండేవారు. ప్రస్తుతం ఆ బావి ఎల్లంపల్లిలో మునిగిపోయింది..' అని గ్రామపెద్దలు చెబుతున్నారు. మొత్తం మీద తాజా తవ్వకాల్లో కీలక ఆధారాలు లభిస్తాయనే ఆశ పురావస్తుశాఖ అధికారుల్లో కనిపిస్తున్నది. అప్పుడే ఈ ప్రాంత ఉజ్వల చరిత్ర బయటకు వచ్చే అవకాశముంది.

1980లో తొలిసారి తవ్వకాలు..

కోటిలింగాలలో చారిత్రక కోట బయటపడ్డ తర్వాత 1980లో తొలిసారి కర్ణమామిడిలో తవ్వకాలు ప్రారంభించినా, అనివార్య కారణాల వల్ల నిలిచిపోయాయి. ఆ తర్వాత తాజాగా గోదావరి ఒడ్డున సుమారు 5 ఎకరాల్లో మరోసారి తవ్వకాలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం నాటి ప్రజలు వాడిన ఇటుకలు, కుండలు, మృణ్మయ పాత్రలు, పూసలు మొదలైన అలంకరణ సామగ్రి బయటపడుతున్నాయి. ఈ ప్రాంతాన్ని అప్పట్లో ఒక పట్టణంగా భావిస్తున్నామనీ, ఈమేరకు కీలక ఆధారాలు లభిస్తాయనే ఆశతో ఉన్నామని పురావస్తు అధికారులు చెబుతున్నారు. ఈ దఫా 45 రోజుల పాటు సుదీర్ఘంగా తవ్వకాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.


పాటిగడ్డకు రెండు కిలోమీటర్ల దూరంలోని కర్ణమామిడి



దానిమ్మ పండు.. ఆరోగ్యం మెండు..

దిలావర్‌పూర్: **దానిమ్మ ఆరోగ్యానికి అమ్మలాంటిది. పండ్లలో దీనికి ప్రత్యేక స్థానముంది. ఆరోగ్య సంరక్షణకూ, అనారోగ్య చికిత్సకూ దానిమ్మ తోడ్పడుతుంది. అన్ని కాలాల్లోనూ లభించే ఈ పండులో అనేక ఔషధ గుణాలుంటాయి. దానిమ్మ గింజలను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌గానూ స్వీకరించవచ్చు. ఈ పండులోని అన్ని భాగాలూ ఉపయోగపడేవే కావడం విశేషం.**

● దానిమ్మలో ఔషధ గుణాలు..

దానిమ్మలో ఔషధ గుణాలు మెండుగా ఉంటాయి. ప్రధానంగా జీర్ణవ్యవస్థకు సంబంధించిన అనేక సమస్యల నివారణలో దానిమ్మను ఔషధంగా వాడుతారు. ఇది తీసుకువచ్చేందుకు దానిమ్మ తోడ్పడుతుంది. దానిమ్మ వేర్లు లేదంటే బెరడుకు నాలుగు రెట్లు నీరు పోసి, బాగా దంచి రసం తీయాలి. దీన్ని గంటకోసారి చొప్పున మూడుసార్లు తీసుకోవాలి. తర్వాత విరేచనాలు కావడానికి ఆముదం లేదా ఇతర ఔషధాలు వేసుకోవాలి. అప్పుడు విరేచనం ద్వారా టెప్‌వార్మ్ బయటకు వస్తాయి. వికారం, ఆకలి లేకపోవడం, కడుపులో మంటలాంటి సమస్యలున్నవారు. 10, 15 మిల్లీలీటర్ల దానిమ్మరసంలో సమానంగా తేనే కలుపుకొని రెండుమూడు సార్లు వాడాలి. దీంతో తక్షణం ఉపశమనం లభిస్తుంది. కొంతకాలం క్రమం తప్పకుండా వాడితే కడుపులో మంట పూర్తిగా తగ్గిపో తుంది. నీళ్ల విరేచనాలు లేదా జిగట విరేచనాలవుతుంటే, దానిమ్మ రసాన్ని తీసుకుంటే తగ్గుతాయి. డీహైడ్రేషన్ సమస్య నుంచి కూడా మనల్ని కాపా డుతుంది. దానిమ్మ రసం జ్వరం తగ్గడానికి,


దిలావర్‌పూర్ మండలం సిర్గాపూర్‌లో దానిమ్మ తోట

గుండె, మూత్రపిండాలు, కాలేయా నికి మంచిటానిక్‌లా పని చేస్తుంది. వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. దానిమ్మ రసంలో శరీరానికి కావా ల్సిన అన్ని ఖనిజలవణాలు లభ్య మవుతాయి. దానిమ్మ బెరడు, ఆకులు, పూవులు, పండు మీది తొక్క, గింజలు, రసం అన్నింటి లోనూ ఔషధ గుణాలున్నాయి. అన్నిభాగాలనూ ఏదో రకంగా వాడుకోవచ్చు.

● దానిమ్మ ప్రయోజనాలు..

సాధారణంగా మాంసాహారం తినే వారిలో టెప్‌వార్మ్ అనే సూక్ష్మజీవి ఉండే అవకాశముంది. ఈ పురుగు కడుపులో, శరీరంలోని వివిధ భాగాల్లో ప్రవేశించి అనేక అనారోగ్య సమస్యలకు కారణమవు తాయి. కడుపులోని టెప్‌వార్మ్‌ను బయటకు జ్వరం వచ్చినప్పుడు నోటిలోని తడి ఆరిపోకుండా ఉండడానికి ఉపయోగ పడుతుంది.

● రాళ్లనూ బయటకు తీస్తుంది..

మూత్రపిండాలలో, మూత్రాశయంలో చిన్న చిన్న రాళ్లు ఉన్నవారు దానిమ్మ గింజలను ముద్దగా నూరి ఒక టీ స్పూన్ ముద్దను ఉలవచారుతో కలిపి ప్రతిరోజూ తాగితే రాళ్లు మూత్రం ద్వారా బయటకు వస్తాయి. చిగుళ్ల గట్టి పడటానికి, చిగుళ్ల నుంచి రక్తం కారకుండా ఉండడానికి, దంతాల ఆరోగ్యానికి దానిమ్మ పండు తొక్క ఎంతగానో ఉపకరిస్తుంది. తొక్కను ఎండ బెట్టి మిరయాలు, ఉప్పు చేర్చి చూర్ణంగా చేసి, దంతాలను శుభ్రం చేసు కుంటే దంతసమస్యలు దూరమవుతాయి.


కార్యక్రమంలో మాట్లాడుతున్న భీంరావు (ఫైల్)

ఆదివాసుల ఆశాజ్యోతి కోట్నాక భీంరావు

» గిరిజనుల్లో మొదటి పట్ట భద్రుడు
» నేడు 15వ వర్ధంతికి ఏర్పాట్లు

ఆసిఫాబాద్ రూరల్: ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన కోట్నాక భీంరావు గిరిజనుల్లో మొదటి పట్టభద్రుడు. విద్య ద్వారా మాత్రమే గిరిజనాభివృద్ధి సాధ్యమని విశ్వసించినవారిలో ఆద్యులు. సమాజసేవే ధ్యేయంగా ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించి, తుదిశ్వాస విడిచేవరకు గిరిజనుల సంక్షేమానికి కృషి చేసి, వారి గుండెల్లో స్థానం సంపాదించుకున్న మహా మనిషి. ముగ్గురు ముఖ్యమంత్రుల హయాంలో గిరిజన సంక్షేమశాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించి, గిరిజనవిద్య, ఆర్థిక, సామాజికాభివృద్ధికి కృషి చేసిన భీంరావు 15 వర్ధంతిని ఘనంగా నిర్వహించేందుకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తయ్యాయి.

వాంకిడి మండలంలోని మారుమూల గిరిజన గ్రామం కోసారాలో భీంరావు జన్మించారు. కోట్నాక జంగు మోకాసి, బాదుబాయి దంపతుల ముగ్గురు సంతానంలో ఆయన రెండో వారు. చిన్నతనం నుంచే చదువుపై శ్రద్ధాసక్తులు కనబరిచారు. బీఏ న్యాయశాస్త్రంలో పట్టా పుచ్చుకున్నారు.


కోట్నాక భీంరావు(ఫైల్)

ఉద్యోగం కంటే ప్రజాసేవే మంచిదనే అభిప్రాయంతో రాజకీయాల్లో అడుగుపెట్టారు. 1962, 1967, 1972లో వరుసగా ఆసిఫాబాద్ నుంచి శాసనసభ్యుడిగా ఎన్నిక య్యారు. అనంతరం 1989లో ఖానాపూర్ నుంచి పోటీచేసి గెలుపొందారు. పీవీ నర్సింహా రావు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి సైతం గిరిజన సంక్షేమ మంత్రిత్వ బాధ్యతలను భీంరావుకు అప్పగించడం ఆయన క్రమశిక్షణ, చిత్తశుద్ధి, అంకితభావం, సేవాదృక్పథానికి నిదర్శనం. భీంరావు మంత్రిగా ఉన్న సమయంలో గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అడవిబిడ్డల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా భూములపై హక్కులు కల్పించారు. అలాగే గిరిజనుల్లో ఉన్న వెనకబాటుతనాన్ని రూపుమాపి చైతన్యవంతులను చేసే సత్తా ఒక్క చదువుకు మాత్రమే ఉందని బలంగా నమ్మిన భీంరావు, గిరిజన విద్యను ఎంతగానో ప్రోత్సహించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల స్థాపన భీంరావు హయాంలోనే జరిగింది. గిరిజన గ్రామాల్లో విద్యుత్, పారిశుధ్యం, గృహనిర్మాణాలపై ఆయన ప్రత్యేయక శ్రద్ధ చూపారు. ఆయన కృషితో గిరిజనుల్లో విద్యాప్రమాణాలు పెరిగి అనేక మంది అడవిబిడ్డలు ఉద్యోగాలు సాధించడమేగాక ఆర్థికంగా నిలదొక్కుకోగలిగారు. గిరిజనులను రాజకీయంగా ప్రోత్సహిస్తేనే చైతన్యవంతులవుతారని గ్రహించిన భీంరావు.. రాజ్‌గోండ్ సేవా సమితి, అవ్వాల్ కమిటీ, రాయి సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆగస్టు 29, 2002న ఆయన కన్నుమూసేవరకూ గిరిజనుల సంక్షేమానికి కృషి చేసి, వారి గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారు. ఈమేరకు మంగళవారం ఆసిఫాబాద్ పట్టణంలోని జుబ్లీ మార్కెట్ రాయి సెంటర్‌లో భీంరావు 15వ వర్ధంతిని ఘనంగా జరిపేందుకు భీంరావు కూతురు, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.


భీంరావును సన్మానిస్తున్న ఆదివాసులు(ఫైల్)

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Who is the winner of World Food Prize for 2017?
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. Find the correct statement?
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. Who is the author of the book "I am HIV positive, so what"?
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. At present the number of Regional Rural Banks (RRBs) in India?
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. The first regional office of New Development Bank (NDB) was opened in..
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. Who is the Pakistan's new High Commissioner to India?
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. The Government of India's Disin vestment Target for 2017-18?
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. Which of the following countries is NOT a member of G7 group?
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. Match the following?

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. Which city will host the Summer Olympics in 2028?
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. Who is Hun Sen?
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. The new Chairman of Railway Board?
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. World's largest Gold consuming country?
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. Who resigns as MD & CEO of Infosys?
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. Who is the President of Argentina?
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. Which of the following statements is correct about Vice-President of India?
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. As per Census 2011 Final data, India's Literacy Rate?
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. The day which is celebrated as the Good Governance Day in India is...
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. Who is the new non-executive Chairman of Infosys?
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. Which of the following novel won the 2017 Man Booker International Prize?
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. Who is the new Chairman and Managing Director of Air India?
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. The 8th World Renewable Energy Technology Congress summit was held in..
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

			19) 4	27) 5	35) 1
			20) 2	28) 1	36) 2
1) 4	7) 3	13) 4	21) 5	29) 5	37) 1
2) 5	8) 2	14) 1	22) 1	30) 2	38) 3
3) 1	9) 3	15) 5	23) 1	31) 1	39) 3
4) 1	10) 5	16) 1	24) 1	32) 2	40) 1
5) 5	11) 5	17) 5	25) 5	33) 2	
6) 3	12) 2	18) 4	26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

